# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ) బుధవారం17 జులై2024 పేజీలు : 12

Digital Edition


## అంగన్వాడి టీచర్లు, సహాయకులకు ప్రభుత్వం తీపికబురు

ప్రజాగొంతుక న్యూస్ డెస్క్:

అంగన్వాడి టీచర్లు, సహాయకులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. పదవీ విరమణ పొందే అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, ఆయాలకు రూ. లక్ష చొప్పున పదవీవిరమణ ప్రయోజనాలు కల్పిస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు. హైదరాబాద్ జిల్లా రహ్మత్నగర్ డివిజన్ ఎస్పీఆర్హెల్స్ ఎన్ఎస్బీనగర్ అంగన్వాడీ కేంద్రం వద్ద మంగళవారం నిర్వహించిన 'అమ్మమాట - అంగన్వాడీ బాట' కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. రెండుమూడు రోజుల్లోనే దీనిపై జీవో ఇచ్చి మాట నిలబెట్టుకుంటామన్నారు. అమ్మమాట- అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులతో సీతక్క మొక్కలు నాటించారు.



## కవితకు అస్వస్థత.. తిరిగి జైలుకు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

దిల్లీ మద్యం కేసు జ్యుడిషియల్ కస్టడీలో భాగంగా దిల్లీ జైల్లో ఉన్న భారాస ఎమ్మెల్సీ కవితకు మంగళవారం దీనదయాళ్ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించారు. మద్యం కేసు జ్యుడిషియల్ కస్టడీలో భాగంగా దిల్లీ తిహాడ్ జైల్లో ఉన్న భారాస ఎమ్మెల్సీ కవితకు మంగళవారం ఇక్కడి దీనదయాళ్ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించారు. జ్వరం, గొంతునొప్పి ఉన్నట్లు కవిత జైలు అధికారులకు తెలియచేయడంతో వారు ఆమెను సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్యపరీక్షలు చేయించారు. అనంతరం తిరిగి జైలుకు తరలించారు.



### ముస్లిం సోదరులకు

## మొహర్రం, శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

ముస్లిం సోదరులు పాటించే మొహర్రంత్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక అని వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి పేర్కొన్నారు. నేడు మొహర్రం సందర్భంగా ముస్లింలకు వైఎస్ జగన్ సందేశం విడుదల చేశారు.

'ముస్లిం సోదరులు పాటించే మొహర్రం.. త్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక. మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి మొహర్రం ప్రతీక. ఇస్లామిక్ క్యాలెండర్లో మొదటి నెల కూడా మొహర్రమే. ఈ పవిత్ర సంతాప దినాలు రాష్ట్రంలో మత సామరస్యానికి, సమైక్యతకు ప్రతిబింబంలా నిలుస్తాయి' అని వైఎస్ జగన్ తెలిపారు.



## శాంతిభద్రతల పరిరక్షణలో రాజీపడొద్దు :

### పోలీస్ అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎక్కడా రాజీపడొద్దని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అన్నది బాధితులతోనే కానీ నేరస్తులతో కాదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపాలని పోలీసులను ఆదేశించారు. డ్రగ్స్ విషయంలో న్యాబ్, ఎక్సైజ్, పోలీసు విభాగాల్లోని అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సచివాలయంలో రోజంతా జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్రంలో శాంతి భద్రతల కాపాడటంలో తీసుకోవలసిన చర్యలపై ముఖ్యమంత్రిగారు దిశానిర్ధేశం చేశారు. పోలీసులు రహదారులపై కనిపించాలని, పీరియాడికల్ క్రైమ్ రివ్యూలు చేయాలని, కమిషనర్లు, ఎస్పీలు మొదలు ఎస్ హెచ్ వోల వరకు క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. గతేడాది కన్నా నేరాలు తగ్గాయని పోలీసు అధికారులు వివరించగా, వాటిని మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు.కల్తీ పురుగు మందులు, ఎరువులు, విత్తనాల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. కొన్నిసార్లు కృత్రిమ కొరత సృష్టించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే ప్రయత్నం చేస్తారని, అటువంటివి జరగకుండా జాగ్రత్త పడాలని హెచ్చరించారు. అటవీ భూముల్లో పండ్ల మొక్కలు నాటడాన్ని ప్రోత్సహించి తద్వారా గిరిజనులకు ఆదాయం పెంచాలి. ప్రాజెక్టు కట్టలు, కాలువ గట్టులు, రహదారుల వెంట తాటి, ఈత చెట్లు నాటాలి.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతిగృహాలు ఒకేచోట ఉండేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటునకు స్థలాలు ఎంపిక చేయాలి.పాఠశాలలకలెక్టర్లు విధిగా పాఠశాలలను తనిఖీ చేయాలి. డీఈవోలు, డిప్యూటీ డీఈవోలు తరచూ పాఠశాలలను తనిఖీ చేయాలి. ఈ సమీక్షలో డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టివిక్రమార్క తోపాటు మంత్రివర్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింకు పెట్టొద్దని ఆరోగ్యశ్రీపై అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేడు కలెక్టర్లతో జరిగిన సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని తెలిపారు. రాష్ట్రంలో ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలన్న డిమాండ్ ఉందన్నారు. ఇందుకు సంబంధించి అధ్యయనం చేసి కొత్త జీవో ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు.



ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. రూరల్ ఏరియాలో పనిచేసే వైద్యులకు పారితోషికం ఎక్కువ అందించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతీ బెడ్ కు ఒక సీరియల్ నెంబర్ ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయం అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. హాస్పిటల్స్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండేలా చూడాలని తెలిపారు.




## ఆగస్టు 15 నుంచిఏపీ లో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

ఏపీ ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పింది. ఆగస్టు 15 నుంచి మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారికంగా వెల్లడించారు. అమరావతిలో ఆయన మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడుతూ, ఉచిత బస్సు ప్రయాణ పథకం విధి విధానాలను త్వరలో ప్రకటిస్తామని ఆయన చెప్పారు.ఇది ఇలా ఉండగా, ఏపీలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. తర్వాత సూపర్ సిక్స్ పథకాల అమలు కోసం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే ఉచిత బస్సు పథకంపై కీలక ప్రకటన వెల్లడైంది. దీంతో ఎప్పుడు అమల్లోకి వస్తుందా అని ఎదురుచూస్తున్న మహిళలకు శుభవార్త రానే వచ్చేసింది.



## టీ.జీ.ఐ.ఐ.సీ. మరియు హెచ్.ఎం.డి.ఏ. లే అవుట్ రద్దు చేయాలి, రైతులకు వున్న పొసిషన్ సాగుచేసుకోనియాలి




ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 16



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం , జిన్నారం గ్రామంలోని సర్వే నంబరు 01. విస్తీర్ణం 420 ఎకరాలు. గత నాలుగు సంవత్సరాలుగా కలెక్టర్ ఆర్డిఓ తాసిల్దార్ కార్లకు పలుదపాలుగా వినతి పత్రాలు ఇచ్చిన ధర్నాలు రాస్తారోకోలు చేసిన రైతులకు ఎలాంటి న్యాయం జరగకపోవడంతో రైతులు జిన్నారం మాజీ మండల అధ్యక్షులు డి.రవీందర్ గౌడ్. వద్దకురైతులు విషయాన్ని తెలుపడం జరిగింది. అధికారులతో మాట్లాడి జిన్నారం రైతులకు త్వరలో న్యాయం చేస్తామని తెలపడం జరిగింది. రైతులు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో కేసు వేయడం జరిగింది. కోర్టులో కేసు ఉండగా టీజీఐఐసీ మరియు హెచ్ఎండిఏ అధికారులు అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. గతంలో జిన్నారం తాసిల్దారు గత నేల వినతిపత్రం ఇవ్వగలగా తన నూతనంగా ఎక్కడకి వచ్చినాను సమస్య పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది. ఆయన ఇప్పటివరకు న్యాయం జరగకపోవడంతో రైతులు వారం రోజులు లో న్యాయం జరగకపోతే ,రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి. వద్దకు అంశాన్ని తీసుకెళ్తామని తాసిల్దార్ చెప్పడం జరిగింది. గతంలో గ్రామ భవిష్యత్తు అవసరాల నిమిత్తం మిగులు భూమి 20 ఎకరాల భూమి తీయడం జరిగింది ఆ భూమి గ్రామంలో ఉన్న ప్రతి రేషన్ కార్డుదారుకి 120 గజాల స్థలం ఇవ్వాలని తాసిల్దార్ భిక్షపతి కి వినతి పత్రంలో తెలియజేయడం జరిగింది. నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న అంశాన్ని పరిశీలించి రైతులకు ఇండ్ల స్థలాలు గ్రామానికి ప్రజలకు న్యాయం చేయాలని తెల పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిన్నారం సర్వేనెంబర్ 01. రైతులు. గ్రామ నాయకులుపల్గొన్నారు

## జగన్నాథ్ రాథయత్ర ముగింపు ముఖ్య అతిథి గడిల శ్రీకాంత్



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 16

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం కార్యక్రమంలో భాగంగా పటాన్ చేరు నియోజకవర్గం పటాన్ చేరు మండలం ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని శ్రీ జగన్నాథ్ స్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న పటాన్ చేరు మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్, అనంతరం జగన్నాథ్ స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించి న ఆలయ కమిటీ సభ్యులు

## దౌల్తాబాద్ లో పాన్ పరుగుల పట్టివేత




ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 16

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ పట్టణంలో నమ్మదగిన సమాచారం మేరకు దళితవాదులో బస్టాండ్ ఎదురుగా గల దేవులపల్లి గ్రామానికి చెందిన మన్నే పాండ్రి అనే వ్యక్తి పాండవలో ప్రభుత్వ నిషేధిత గుట్కా తంబాకు అమ్ముతున్నాడని సమాచారం మేరకు హత్నూర ఎస్సై మరియు సిబ్బందులతో వెళ్లి తనకి చెయ్యగా అతని వద్ద ప్రభుత్వం పాన్ మసాలా ప్యాకెట్ లభించగా సమక్షంలో పంచనామా చేసి స్వాధీన పరచుకోనేనది మరియు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైదని వీటి విలువ 30 వేల వరకు ఉంటుంది ప్రభుత్వం నిషేధించిన వీటి గుట్కాలను తంబాకులను పదార్థాలను ఎవరు కుడా అమ్మ రాదని పోలీసులు వారి తరపున హెచ్చరించడం అయినది ఎవరైనా ప్రభుత్వనిషేధిత గుట్కాలను అమ్మినట్టయితే ప్రజా దృష్టికి వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ఎస్సై సుభాష్ తెలియజేశారు

## చౌటుప్పల్.వైద్యుల మండల అధ్యక్షులుగా గట్టు సుధాకర్



యాదాద్రి భువనగిరి జులై 16 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం గ్రామీణ వైద్యుల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. సోమవారం రోజున చౌటుప్పల మండల గ్రామీణ వైద్యులు అందరూ సమావేశమై ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. చౌటుప్పల్ మండలం గ్రామీణ వైద్యుల నూతన కమిటీ అధ్యక్షునిని మరియు కార్యవర్గం సభ్యులను ఎన్నుకోవడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి గ్రామీణ వైద్యుల జిల్లా, జోనల్ మరియు మండలసంబంధించిన టువంటి కమిటీ అధ్యక్షులు కార్యవర్గం సభ్యులు ఈ యొక్క సమావేశానికి హాజరు కావడం జరిగినది. అదేవిధంగా గ్రామీణ వైద్యులు అందరూ కూడా హాజరై యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.చౌటుప్పల్ మండలం డి నాగవరం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు గట్టు సుధాకర్ ను అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగినది .అదేవిధంగా ఉపాధ్యక్షులుగా మైలారం రాజును అదే విధంగా ప్రధాన కార్యదర్శిగా కొంగరి ప్రసాదును, కోశాధికారిగా భాస్కర్ ను ఎన్నుకోవడం జరిగినది.గౌరవ అధ్యక్షులుగా పసుల యాదయ్య,గంగపురం సత్యనారాయణ నిమ్మల యాదగిరి ,కృష్ణయ్య, సాతిరి శ్రీధర్,మరియు సంఘం సభ్యులు గా మంత్రి యాదగిరి, దుస్స నరేందర్,మైలారం ఉదయ్,గట్టు మల్లేశ్, మైలారం కృష్ణ, తదితరులను ఎన్నుకోవడం జరిగినది.

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జావిద్ కన్ను మూత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం//హాజారిగూడెం//





నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హజారి గూడెం గ్రామం నిన్న (15-7-2024) సాయంత్రం 6-00 గంటలకు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు షేక్ జావిద్ ( ప్రస్తుతం తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాల పిట్టలగూడెంలో పీ ఈ టి గా విధులు నిర్వహిస్తున్నాడు)హార్ట్ స్ట్రోక్ వల్ల స్వర్గస్తులయ్యారని తెలియజేయడానికి చింతిస్తూఈ రోజు (16-7-2024)వారి స్వగృహంలో కీర్తిశేషులు షేక్ జావిద్ యొక్క పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వర్ర వెంకటరెడ్డి- గంగాభవాని ,వడ్డే సతీష్ రెడ్డి,గోపిశెట్టి నరసింహ,కారంపూడి సత్యనారాయణ రాజు,వద్ధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుంటుక మధుసూదన్ రెడ్డి,గడ్డం సోము,షేక్ మక్బూల్,షేక్ హుస్సేన్,రావులపాటి ఎల్లయ్య,మరియు గుంటక పుల్లారెడ్డి షేక్ జలీల్, పెరుమాళ్ళ రవికుమార్, కాట్నం నాగరాజుగౌడ్,పేర్ల సైదులు,లింగాకర్ నరేష్ పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2003-2004





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//నాగార్జున సాగర్ నియోజక వర్గం//

పేదరికం చదువుతోనే దూరం అవుతుందనిఉన్నత స్థాయికి ఎదగడానికి చదువు ఎంతో దోహదపడుతుందని విశ్రాంత ప్రధానోపాధ్యాయులుదామోదర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విఘ్నేశ్వర ఫంక్షన్ హాల్లో పెన్ పహాడ్మండలం అనాజిపురం ఉన్నత పాఠశాల 2003-2004 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువు విలువలతోకూడిన విద్యను నేర్పుతుందన్నారు. విద్యార్థులు చదువుకున్నప్పుడే సమాజానికి ఉపయోగపడతారని,జీవనోపాదులను మెరుగుపడతాయన్నారు విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులనుగౌరవించాలని కోరారు. ముందుగా ఉపాధ్యాయులను పూల మాలలు,శాలువాలతో ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా లోని ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ యొక్క సతీమణి షేక్ ఫాతిమా,యొక్క స్నేహితులు మరియు ఉపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు,పుష్పలత, నరేందర్, శ్రీధర్,సుంకరబోయిన వెంకన్న, శ్రీనివాస్,యాదయ్య, పూర్వ విద్యార్థులు కృష్ణ,మహేష్, రాంబ్రహ్మం,లింగయ్య,అంజలి, ఫాతిమా, మాదవి ,మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

అగ్నిప్రమాదంలో కాలిపోయిన షాపులను పునర్నిర్మానానికి కృషి చేస్తా
పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచన
ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాలి
బాధిత కుటుంబాలకు 10 వేల వ్యక్తిగత ఆర్థిక సాయం
హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్





హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదంలో కాలిపోయిన చిరు వ్యాపారులకు అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. మంగళవారం అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడారు. అగ్ని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని, బీఆర్ఎస్ పార్టీ తరఫున సంఘీభావం ప్రకటించారు. బాధితులు అధైర్య పడవద్దని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్నారు. అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఆస్తి విలువను అంచనా వేయాల్సిందిగా అధికారులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా చిరు వ్యాపారుల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారుల దుకాణాలను పునర్నిర్మించడానికి తన వంతుగా వ్యక్తిగతంగా ఒక్కో బాధితునికి 10000 ఆర్థిక సాయం అందిస్తానన్నారు. అదేవిధంగా మూడు రోజుల్లోపు ప్రభుత్వం చొరవ తీసుకొని ఒక్కో షాపుకి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించాలని ఆయన అన్నారు. పునర్నిర్మానానికి ఎంత ఖర్చు అవుతుందో తెలుసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సంఘటనకు సంబంధించి షార్ట్ సర్క్యూట్ జరిగిందా లేక ఇంకెవరైనా కావాలనే చేశారో తెలుసుకోవాలని పోలీసు అధికారులను విజ్ఞప్తి చేశారు. కాగా అగ్ని ప్రమాదంలో షాపులు కాలిపోయిన విషయం తెలియడంతో సంధ్యానే మహిళ స్పృహ తప్పి పడిపోయింది. విషయం తెలుసుకున్న ఆమెను ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శించారు. అధైర్యపడవద్దని తప్పక అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, మొలుగు సృజన పూర్ణ చందర్, తాళ్లపల్లి శ్రీనివాస్, కేస్ రెడ్డి లావణ్య నర్సింగ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జావీద్ మృతి బాధాకరం: ఎమ్మెల్సీ కోటిరెడ్డి.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్గొండ జిల్లా //నాగార్జునసాగర్ నియోజకవర్గం//

నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గంఅనుముల మండలం,హాజారిగూడెం గూడెం గ్రామ వాస్తవ్యులు,తెలంగాణ ఉద్యమ నాయకుడు,పిట్టల గూడెం మైనార్టీ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నిన్న సాయంత్రం గుండె పోటుతో మరణించటం జరిగింది.ఈరోజు వారి నివాసంలో వారి పార్థీవ దేహాన్ని సందర్శించి,ఘన నివాళులు అర్పించిన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి షేక్ జావీద్ మృతి చాలా బాధాకరం అని,ఒక క్రమ శిక్షణా గల క్రీడాకారుడిగా గుర్తింపు పొందిన జావీద్ క్రీడా రంగానికి తీరని లోటు అని అన్నారు.వారి మృతి పట్ల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.ఎమ్మెల్సీ తో పాటుఅనుముల మండల మాజీ ఎంపీపీ సుమతి పురుషోత్తం,జిల్లా కౌన్సిలర్ల సంఘం అధ్యక్షుడు వర్ర వెంకట్ రెడ్డి,హాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దొరేపల్లి వెంకటేశ్వర్లు, హజారిగూడెం మాజీ సర్పంచ్ వద్ది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ జలీల్,మాజీ సర్పంచ్ కున్ రెడ్డి అబ్బి రెడ్డి,ముస్లిం మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్,షరీఫ్ సార్,గుంటక మధుసూధన్ రెడ్డి,సి.కె యూత్ అధ్యక్షులు బండి రమేష్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మద్ది మడుగు మార్క్,రావుల పాటి ఎల్లయ్య,కొట్టల శ్రీను,బద్రి,ఉద్యమ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు టిడిపినే. శరణ్యం

యాదాద్రి భువనగిరి జులై 16 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రంలో టిడిపి నే శరణ్యమని గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడే తెలంగాణ ప్రజలకు ఎంతో కొంత మేలు జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కాటపల్లి వెంకటేశం అన్నారు మంగళవారం ఆయన ప్రజా గొంతుక ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణలో ప్రజలను ఉద్యమకారులను నాశనం చేసిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీదేనని అన్నారు అందుకే తెలంగాణ ప్రజలు మళ్లీ ఒకసారి తెలుగుదేశం పార్టీకి అవకాశం ఇచ్చి చూడాలని ఆయన అన్నారు రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయకత్వంలో తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు తొందరలో భువనగిరి జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల.సమావేశం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



ప్రజా గొంతుక జూలై 16 ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం (వ్యవసాయ మార్కెట్ యార్డు)లో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సి ఎం ఆర్ ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,అర్హులైన లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నర్సింహా,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖన్,డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, నాయిని మాధవ రెడ్డి,మాజీ ఎంపీపీ జాని యాదవ్, పట్టణ కౌన్సిలర్ భూదేవీ సైదులు సిరాందాష్ కృష్ణయ్య,పాప నాయక్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగభూషణం, లోకాసాని కృష్ణయ్య, మాజీ జెడ్ పి టి సి బుచ్చి లచ్చిరాం,మాజీ ఎంపీపీలు బిక్కు నాయక్,పార్వతి చందు నాయక్,భారత్ నాయక్, మాజీ ఎంపీటీసీ యుగంధర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్,తదితరులు పాల్గొన్నారు



## చైర్మన్ హెూదాలో తొలిసారిగా రాయల ఖమ్మం రాక.. ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు..





పైనంపల్లి నుంచి ఖమ్మం వరకు భారీ ర్యాలీ..
గిడ్డంగులను రైతులకు అందుబాటులోకి తెస్తా..రాయల నాగేశ్వరరావు
ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ హెూదాలో తొలి సారిగా ఖమ్మం వస్తున్న రాయల నాగేశ్వరరావు కు జిల్లా సరిహద్దు నేలకొండపల్లి మండలం పైనంపల్లి వద్ద కాంగ్రెస్ శ్రేణులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిడ్డంగులను రైతులకు అందుబాటులోకి తీసుకొస్తా అన్నారు.తనపై నమ్మకం ఉంచి నాకు పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు జిల్లా మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను రైతు బిడ్డగా రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. మరిన్ని నూతన గిడ్డంగులు నిర్మించేందుకు కృషి చేస్తానని రాయల నాగేశ్వరరావు అన్నారు. అనంతరం భారీ బైక్ ర్యాలీతో నేలకొండపల్లి మీదుగా ముదిగొండ మండలం వెంకటాపురం లోని పంక్షన్ హాల్ కు చేరుకున్నారు. అక్కడ తన మాతృ మూర్తి రాయల కమలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఖమ్మం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి రెడ్డి భవన్ కు చేరుకున్న రాయల..అక్కడ కొద్దిసేపు కార్యకర్తలతో ముచ్చటించారు. అక్కడ నుంచి మామిళ్లగూడెం లోని వివిసి పంక్షన్ హాల్లో బంధు, మిత్రులు ఏర్పాటు చేసిన అభినందన సభలో రాయల పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాలను ప్రారంభించిన ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// దేవరకొండ//





నల్గొండ జిల్లాదేవరకొండ నియోజకవర్గం (మం, గ్రా)నేరేడుగొమ్మ లో కస్తూరిబా పాఠశాల ప్రారంభానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి వారితో పాటు స్థానిక బాలునాయక్ తో కలిసి ప్రారంభించరు,ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకస్తూరిబా పాఠశాలను ప్రారంభించిన ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డిప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// దేవరకొండ//నల్గొండ జిల్లాదేవరకొండ నియోజకవర్గం (మం, గ్రా)నేరేడుగొమ్మ లో కస్తూరిబా పాఠశాల ప్రారంభానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి వారితో పాటు స్థానిక బాలునాయక్ తో కలిసి ప్రారంభించరు,ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.కర్తలు పాల్గొనడం జరిగింది.

## వన మహెూత్సవాన్ని దిగ్విజయం చేయండి

ప్రజా గొంతుక జూలై 16 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ





పట్టణంలోని జూనియర్ బాలుర కళాశాల ఆవరణంలో మున్సిపల్ సిబ్బంది వారు ఏర్పాటు చేసిన హరిత వన మహెూత్సవ కార్యక్రమంలో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి మరియు మున్సిపల్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సందర్భంగా మాట్లాడుతూహరితవనాలు ఎంతో అవసరమని, వనాలను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు.దేవరకొండ నియోజక వర్గంలో అధిక మొత్తంలో మొక్కలు నాటడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు,పట్టణ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు నీటి కొరత లేకుండా చేస్తాం

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ ఆదర్శ ఉన్నత పాఠశాలలో నీటి కొరతతో విద్యార్థులు సతమతమవుతున్నారని ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి తెలిపారు.వెంటనే ఆమె ఈ విషయంపై స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్. ఆంజనేయులుని సంప్రదించారు. ఆయన వెంటనే స్పందించి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి పాఠశాలలో విద్యార్థులకు నీటి కొరత లేకుండా చేయడమే మా ప్రథమ లక్షమని పేర్కొన్నారు. విద్యార్థులు పడుతున్న సాదకబాదలను అర్థం చేసుకొని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు అడిగిన వెంబడే నూతన బోరు బండిని పిలిపించి బోరు వేయడం జరిగిందన్నారు.అటు గ్రామ ప్రజల సమస్యలు కానీ పాఠశాల విద్యార్థుల సమస్యల పైన వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు ముజాహిద్పూర్ గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థుల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చంద్రభూపాల్ రావు, భీంభాస్కర్,గుండా బాలకృష్ణ,వేముల రాములు,హాస్టల్ వార్డెన్ కల్పన,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,పాఠశాల విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## అమ్మ మాట-అంగన్ వాడి బాట



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నాగార్జున సాగర్ నియోజక వర్గం//నందికొండ మున్సిపాలిటీ//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నందికొండ మున్సిపాలిటీ ఆరో వార్డు ,ఒకటో అంగన్ వాడి కేంద్రంలో, ప్రభుత్వం చేపట్టిన, అమ్మ మాట-అంగన్ వాడి బాట,కార్యక్రమాన్ని నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి పాల్గొని మాట్లాడుతూ చిన్నారులకు అంగన్వాడి స్కూల్లో పంపియాలని,మంచి విద్య, అదేవిధంగా బలమైన ఆహారం,గర్భిణీలకు పౌష్టిక ఆహారాన్ని, అందిస్తున్న అంగనవాడి ప్రతి ఒక్క పేద ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరినారు,ఈ కార్యక్రమంలో అంగనవాడి ఆయమ్మ జి ప్రియాంక, చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు,

## ఖాళీగా ఉన్న పోస్టులన్నిటిని భర్తీ చేయాలి.



24 గంటల వైద్య సేవలను అందించాలి.. సిపిఎం డిమాండ్
యాదాద్రి భువనగిరి జులై 16 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు అన్నిటిని భర్తీ చేయాలని 24 గంటల వైద్య సేవలు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారుసిపిఎం పోరుబాటలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ మండల కేంద్రమైన వలిగొండ పట్టణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు మెడికల్ ఆఫీసర్లు అవసరం ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని ఖాళీగా ఉన్న రెండు డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ఆసుపత్రిలో మూడు మొదటి ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు ఖాళీగా ఉన్న నైట్ వాచ్మెన్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని స్వీపర్లు కేవలం ఒక్కరే ఉన్నారని నూతనంగా నిర్మించిన భవనంలో అదనంగా మరొక స్వీపర్ అవసరం ఉందని అదేవిధంగా మేల్ సూపర్వైజర్ ఖాళీగా ఉందని వెంటనే ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు నిత్యం వందలాది మంది ప్రజలు వైద్యం కోసం వస్తున్నారని నూతనంగా నిర్మించిన భవనంలో ప్రభుత్వం వెంటనే అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,సిపిఎం నాయకులు రాధారపు మల్లేశం,వేముల లక్ష్మయ్య,దేశపాక యాదయ్య, పోలేపాక గణేష్,స్థానికులు ఎదురుగట్ల యాదగిరి, పోలేపాక శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు

## భాదితులతో మాట్లాడి ధైర్యం చెప్పి,న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ప్రణవ్



అగ్నిప్రమాదచిరువ్యాపారస్తులకుప్రణవ్భరోసా.కాలిపోయినదుకాణాలనుపరిశీలించినప్రణవ్షయం

తెలియగానేసహయకార్యక్రమాల్లోపాల్గొనవలసిందిగా కార్యకర్తలకు,నాయకులకు అదేశం. భవిష్యత్ లోఇలాంటివిజరగకుండాశాశ్వత పరిష్కారం కోసం కృషి.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

సోమవారం సాయంత్రం హుజురాబాద్ పట్టణంలో జరిగినటువంటి అగ్నిప్రమాదం చాలా బాధాకరమని నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం అగ్నిప్రమాదం జరిగిన చోటును ప్రణవ్ పరిశీలించారు.ఈ సందర్బంగా తమ జీవనాధారమైన షాపులను కోల్పోవడం జరిగిందని ప్రణవ్ ముందు ఆవేదన చెందగా వారికి నేనున్నా అని ధైర్యం చెప్పి ఓదార్చారు.అగ్ని ప్రమాదానికి సంబంధించిన కారణాలను చిరు వ్యాపారస్తులతో,అధికారులతో మాట్లాడి,బాధితులకు న్యాయం జరిగేలా మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.సుమారు 35 దుకాణాలకు సంభందించి షాపులు పూర్తిగా దగ్ధం అయ్యాయని,స్థానిక అధికారులకు నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని నివేదిక వచ్చిన తర్వాత నష్ట పరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.చిరు వ్యాపారస్తులుఎవరు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం వారిని అదుకుంటుందని భరోసా కలిగించారు.



## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కు నామినేటెడ్ కాదు మంత్రి పదవి ఇవ్వాలి

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణకి నామినేటెడ్ కాదు,మంత్రి పదవి ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే డా వంశీకృష్ణ డిసిసి అధ్యక్షులుగా రెండు సార్లు దిగ్విజయంగా కొనసాగుతూ రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నిరంతరం కృషి చేశారని అయన అన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో ఉన్న నాలుగు నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ అన్నారు. డా వంశీకృష్ణ పార్టీ అధికారంలోకి రావడానికి చేసిన కృషికి గుర్తింపుగా మంత్రి పదవి ఇవ్వాలని ఆయన రాష్ట్ర నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు.

## చిన్ననాటి నుండి ఆరోగ్యం పై అవగాహన కల్పించాలి. అమ్మ మాటం అంగన్వాడి బాట కార్యక్రమం ప్రారంభం.





ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ కొత్తపేట అంగన్వాడి కేంద్రంలో ప్రారంభించారు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాల నుండి విద్యార్థులతో పాటు పిల్లలు, తల్లులతో కలిసి ఐసిడిసి సూపర్వైజర్ రాజేశ్వరి అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు చిన్నపిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో పోషక విలువలతో కూడిన మంచి ఆహారాన్ని అమ్మనుమర్పించే విధంగా వండి పెట్టడం జరుగుతుందని ,ఆటపాటలతో చిన్నారులకు ప్రి స్కూల్ విద్యను అందిస్తాం అని తెలిపారు.చిన్ననాటి నుండి ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ మెలికలను నేర్పిస్తామని అని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి నెల పిల్లల ఎత్తు బరువులను తూకం వేసి వారికి ఎలాంటి పోషక ఆహారాలను అందించాలి అని తల్లితండ్రులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అందువలన ప్రతి ఒక్కరు చిట్టి చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు తప్పకుండా పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆకుల విజయలక్ష్మి కల్లేపల్లి సుగుణ మంద సులోచన పాఠశాల ఉపాధ్యాయులు తో పటు పలువురు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట..



ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి

తల్లిదండ్రులు తమ చిన్నపిల్లలను ప్రవేట్ స్కూళ్లకు పంపవద్దని అంగన్వాడి స్కూల్ లోకి పంపాలని భీమదేవరపల్లి మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎల్. సుశీల తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారి వెంట ప్లకార్డులతో ర్యాలీ చేపట్టి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ వేలకు వేలు వెచ్చించి ప్రైవేట్ స్కూళ్లకు పంపవద్దని ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా అంగన్వాడి స్కూళ్లలో విద్యతోపాటు ఆటపాటలు ఉంటాయని తెలియజేశారు.

## అర్హత కలిగిన అంగన్వాడి హెల్పర్లకు టీచర్లుగా ప్రమోషన్ ఇవ్వాలి. -సి ఐ టి యు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా

అర్హత కలిగిన అంగన్వాడి హెల్పర్లకు టీచరుగా పదోన్నతి కల్పించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి కోరారుమంగళవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి (మహిళా శిశు సంక్షేమ శాఖ) సక్కుబాయి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉండి అంగన్వాడీ హెల్పర్ గా పనిచేస్తూ అనుభవం కలిగిన వారికి పదోన్నతులు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. 60 సంవత్సరాల వయసు కారణంగా రిటైర్మెంట్ అవుతున్నవారు, సూపర్వైజర్ గా పదోన్నతి పొందిన వారి స్థానాలలో హెల్పర్లకు పదోన్నతులు కల్పించిన తరువాత ఖాళీ పోస్టులు చూపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ నలగొండ ప్రాజెక్టు అధ్యక్షురాలు పి సరిత, యూనియన్ నాయకులు పి.అనిత ఏ.ఇందిరా,టి లక్ష్మి, బి.నళిని,జి పద్మ, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు

## వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం.





ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

రైతే దేశానికి వెన్నుముక అని, దేశంలో 75 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. ఆహారం ఉత్పత్తికి రైతులు పడే శ్రమను ప్రత్యక్షంగా చూసేందుకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఐదో తరగతి విద్యార్థులు మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ మాట్లాడుతూ, పుస్తకాలతో కుస్తీ పట్టి, ఆ తరగతి గదులకే పరిమితం కాకుండా, వ్యవసాయ జీవనం, తమ ప్రాంతంలో పండే పంటలను విద్యార్థులకు వివరించడానికి, క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడానికి పంట పొలాలకి తీసుకెళ్లామని, ఈ రోజుల్లో పిల్లలకు వ్యవసాయం పట్ల అవగాహన లేకుండా పోతుందని, పిల్లలకు ప్రత్యక్షంగా వరి నాటు వేసే విధానాన్ని చూపించడానికి తీసుకొని రావడం జరిగిందని అన్నారు. వ్యవసాయంపై విద్యార్థి దశ నుంచి అవగాహన ఉండాలని అన్నారు. విత్తనాలు చల్లి వరి నాటు నుండి పంట చేతికి ఎలా వస్తుందో విద్యార్థులకు వివరించామని అన్నారు. విద్యార్థులు పొలంలో స్వయంగా నాట్లు వేశారు. రైతులు పడే కష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని క్రితిక మాట్లాడుతూ, రైతులు, మా తల్లిదండ్రులు మనం రోజు తినే అన్నం కొరకు పంట పొలాల్లో ఎలా కష్టపడుతున్నారు, మనం తినే అన్నం ఎలా వస్తుంది అనే విషయంపై మా ఐపిఎస్ స్కూల్ యాజమాన్యం నిర్వహించిన ప్రోగ్రాం వలన తెలుసుకున్నామని, స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వంగవీడు గ్రామంలో ఘనంగా శీతల భవాని పండగ







ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం వంగవీడు గ్రామంలో బంజారా లు శీతల భవాని పండుగను ఘనంగా జరుపుకున్నారు."శీతల భవాని పండుగ ప్రత్యేకత"శీతల భవాని పండుగ ప్రపంచం వ్యాప్తంగా నివసిస్తున్న బంజారాలు వారి సంస్కృతి, సాంప్రదాయాలకు ఉత్పత్తికగా నిలిచే పండుగగా కోలుచుకోవడం జరుగుతుంది. ఇలాంటి పండుగ ప్రపంచంలో ఎక్కడా చూసినా మనకు కనిపించదు. ఈ పండగ బంజారాల యొక్క ఐక్యతను చాటి చెపుతుంది.పంట పొలాలు సాగు చేసే క్రమంలో తొలిసారిగా శీతల పండగ ప్రారంభమవుతుంది. హిందూ పండుగలో ఉగాది తొలి పండుగ ఎలా ఉందో. అలాగే శీతల భవాని పండుగ బంజారాల యొక్క మొదటి పండుగ. ఈ పండుగను వివిధ తండాలలో ఆ తండా ప్రజల పెద్ద మనుషులంతా కలిసి ఆషాడ మాసంలో ఒక మంగళవారం ఎంచుకొని పండుగను జరుపుతారు ఇలా ప్రతి సంవత్సరము కేవలం మంగళవారం రోజు మాత్రమే జరపటం ఈ పండుగ యొక్క ప్రత్యేకత ఆనవాయితీ. లంబాడీల పండుగలలో మొదటిది ప్రధానమైనది "దాటుదు,, "శీతల పండుగ తండాల సరిహద్దుల్లోని పొలిమేర కూడలి వద్ద శీతల భవాని ప్రతిష్టను ప్రతిష్టించి పురుషులంతా నంగారా వాయిద్యాలు వాయిస్తూ కోళ్లు మేకలతో మహిళలు, యువతలు బోనాలతో ఆడుతూ పాడుతూ ఈ పండుగను చాలా ఘనంగా జరుపుకుంటారు.లాప్సి పాయసం సమర్పిస్తారు కోళ్లు, మేకలను బలి ఇచ్చి వాటిని పైనుండి పశువులను దాటిస్తారు అలా చేయడం వల్ల పిల్లజల్లా ఆరోగ్యంగా ఉంటారని పాడిపంటలు బాగా పండుతాయి అని బంజారాల యొక్క నమ్మకం. దేవతను పూజించే క్రమంలో పెద్దమనిషిని పూజారిగా ఉంచి అతని చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించడం బంజారాల ఆచారం. ఎక్కువ పశువు సంపద వృద్ధి చెందాలని తండా ప్రజలందరినీ దేవత చల్లగా ఉండేలా దీవించాలని పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండాలని ప్రజలకు కలరా విష జ్వరాల బారిన పడకుండా ఉండటం కొరకు బంజారాలో అత్యంత నిష్టతతో కొలుచుకునే పండుగ శితుల భవాని పండుగ సీతల భవాని పండుగను వంగవీడు తండా నాయక్ భూక్య హచ్య నాయక్ కరభారీ భద్రునాయక్ తులసా నాయక్ వస్త్రామ్ నాయక్ జంబు నాయక్ గోరియా నాయక్ సక్రు నాయక్, పకీర నాయక్ మొదలగు వారు పాల్గొన్నరు.

## ప్రమాణ స్వీకారానికి నీలం మధును ఆహ్వానించిన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్జ్ఞానేశ్వర్



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 16

తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమతులైన జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రేపు 17వ తేదిన జరిగే తన ప్రమాణ స్వీకారానికి రావాల్సిందిగా నీలం మధు ముదిరాజ్ ను ఆహ్వానించారు. చిట్కుల్ లోని నీలం మధు కార్యాలయంలో ఆయనను కలిసి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు లో సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ గా ముదిరాజ్ వర్గాల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేస్తున్న సంధర్భంగా శుభాకాంక్షలు తెలిపారు

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

పి ఆర్ టి యు వ్యవస్థాపక అధ్యక్షులు, టిపిసిసి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు పిఆర్టియు వ్యవస్థాపక అధ్యక్షులు టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గాలి రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్లో మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఆత్మీయ సమావేశం మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని మాట్లాడారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులుసంఘటితంగా ఉండి ఎదుర్కొంటున్న తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. పదోన్నతులు బదిలీలు, హెల్త్ కార్డులు, విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానని తెలిపారు. అతి త్వరలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, ఈ నెల వేతనం జాప్యం విషయం కూడా త్వరలో పరిష్కారం అవుతుందని భరోసా కల్పించారు. సెలవుల పరిమితిని కూడా పెంచేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, కేజీబీవీ లలో పనిచేసే సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. త్వరలో ప్రభుత్వం పటిష్టమైన కేర్ టేకర్ వ్యవస్థను తీసుకురాబోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టియు రాష్ట్ర అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, పిఆర్ టి యు సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామ్మోహన్, ఉపేందర్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సంఘం నాయకులు సౌజన్య, సాయి ఈశ్వరి, నాగేశ్వరరావు, రవీందర్ గౌడ్, శ్రీను, స్వామి, కార్తీక్, రమేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



మంగళవారం రోజున హైదరాబాద్ లోని మలక్ పేట లో గల తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్యాలయాల కాంప్లెక్స్ లో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ గా పదవీ భాధ్యతలు స్వీకరించిన ముత్తినేని వీరయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి, కాంగ్రెస్ పార్టీ కండువాతో సత్కరించి,పూల బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన జాతీయ వికలాంగుల నెట్వర్క్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు , న్యాయవాది, వికలాంగుల నెట్వర్క్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్,ఇనుముల సతీష్.

## యాదయ్య కుటుంబాన్ని పరామర్శించిన భగత్...



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...

గుర్రంపోడు మండలం, చామలేడు గ్రామానికి చెందిన దాము యాదయ్య ఇటీవల అనారోగ్యా%శీ%తో మృతి చెందడం వలన వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి,అయితే గొని కృష్ణ గౌడ్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సిరాజు,పృథ్వి రాజ్,దోటి గణేష్,మర్ల రమేష్,పొగాకు కొండల్,మేడి లింగయ్య,వనమాల మహేందర్,పగిడిమర్రి నరసింహ,సిలువేరు యాలాద్రి,కుందారపు యాదగిరి,జాల చంద్రయ్య,బొమ్ము నాగరాజు, ఇటికాల శివాజీ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ ఉప్పల వెంకటేష్....



ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్బాంధవుడు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ ఉప్పల వెంకటేష్,తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక /జులై 16/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కల్వకోలు భాస్కరయ్య మృతి చెందిన విషయాన్ని ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 3000/- సహాయము అందజేశారు మరియు తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ 2000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్, మోహన్ రెడ్డి, మీసాల మధు,పసుల మల్లేష్, పబ్బతి మల్లేష్, మీసాల మహేష్, లక్ష్మయ్య, మల్లయ్య, పెంటయ్య ,శ్రీను,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బీ ఆర్ ఎస్ రాయికల్ పట్టణ అధ్యక్షునిగా : ఎలిగేటి అనిల్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్ టౌన్



జగిత్యాల జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావా వసంతసురేశ్, మాజీ మార్కుఫెడ్ చైర్మన్ లోకా బాపురెడ్డిలు పాత్రికేయులతో ప్రెస్ మీట్ నిర్వహించిన అనంతరం రాయికల్ పట్టణానికి చెందిన ఎలిగేటి అనిల్ కుమార్ ను బీఆరెస్ రాయికల్ పట్టణ అధ్యక్షునిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు..అనిల్ గతంలో ఆరు సంవత్సరాలు రాయికల్ మండల బీఆరెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా పార్టీకి సేవాలందించి,ప్రస్తుతం అతని సతీమణి బీఆరెస్ పార్టీ తరుపున కౌన్సిలర్ గా సేవలు అందిస్తుండడంతో పార్టీ గుర్తించి పట్టణ పార్టీ బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు..ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పై పోరాటం చేస్తూనే పార్టీ కోసం కష్టపడతానని ఎలాంటి వ్యక్తిగత విషయాల జోలికి పోకుండా ఖచ్చితమైన ప్రతిపక్ష పాత్రను బీఆరెస్ కార్యకర్తలతో కలిసి పోషిస్తామని తెలిపారు..ఇట్టి నియామకానికి కృషి చేసిన జిల్లా పార్టీ చైర్మన్ విద్యాసాగర్ రావు, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వసంతసురేశ్,ఎమ్మెల్సీ రమణ,లోకా బాపురెడ్డి,రాయికల్ పట్టణ కౌన్సిలర్లకు,నాయకులకు ముఖ్యంగా ఈ స్థాయిలో ఉండటానికి కారణమైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు రుణమాఫీ పైన హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రాయికల్ టౌన్



రాయికల్ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పత్రికా సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు చేపట్టబోయే రుణమాఫీపై మాట్లాడుతూ ఆనాడు %ఖ్రా~ా% ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏక కాలంలో 1 లక్ష రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని మళ్ళీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ హయాంలో 2 లక్షల రూపాయలు ఏక కాలంలో రుణమాఫీ చేయడం హర్షించవలిసిన విషయంగతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని పేర్కొన్నప్పటికి అది విడతల వారిగ వచ్చేసరికి కేవలం వడ్డీ మాఫీ అమలు కార్యక్రమంగా మిగిలి పోవడం జరిగింది ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ప్రభుత్వం పై కొంత ఆర్థిక భారంగా భావించినప్పటికీ రైతు సంక్షేమం ప్రధానం కాబట్టి రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో పేర్కొన్న విదంగా ఏ విధం అయిన ఆంక్షలు లేకుండా కుటుంబం ఒక యూనిట్ గా ఆగస్టు15 లోపు 2 లక్షల రూపాయలు పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేసే విదంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందిప్రతిపక్షాలు రైతులను కన్ఫ్యూజన్ పెట్టె విదంగా ప్రయత్నాలు చేస్తున్నాయి .రేషన్ కార్డు అనేది ఫ్యామిలీ యూనిట్ ను గుర్తింపు చేయడానికి మాత్రమే ఉదాహరణకు భార్యాభర్తలు ఉంటారు భార్య భర్తలకు కలిపి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అవుతుంది వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా దీని పైన క్లారిఫికేష్ ఇచ్చారు లిరేషన్ కార్డ్ ఫ్యామిలీ యూనిట్ గుర్తింపు చేయడానికి తప్ప రుణమాఫీ అమలు చేయడానికి ఏ విదంగా అభ్యంతరం కాదు రేషన్ కార్డు లేనివారు కూడా 2 లక్షల రుణమాఫీ పొందే అవకాశం ఉంది రైతాంగంలో ప్రతిపక్షాలు ఎదో ఒక విధం అయినటువంటి సమస్యలు సృష్టింప చేయాలని ప్రయత్నం జరుగుతుందికాంగ్రెస్ దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో ఏక మొత్తంలో 2 లక్షల రుణమాఫీ చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్తుంటే భారతీయ జనతాపార్టీ ఉదాహరణకు తీసుకుంటే బీజేపీ పాలిత రాష్ట్రలలో దేశంలో ఎక్కడ కూడా రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేపట్టడం లేదురుణమాఫీ అమలు చేయాలన్న సంకల్పం కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందిగత ప్రభుత్వంలో సాగు చేయని భూమికి ఏదైతే ఉందో రైతు బంధు ఇవ్వడంతో నిధులు దుర్వినియోగం కావడం జరిగిందో ఆ విధంగా కాకుండా సాగు చేసే రైతుకు మాత్రమే రైతు భరోసా కల్పించాలని ప్రభుత్వం ముందుకు వెళుతుంపంటల బీమా కూడా గత ప్రభుత్వ హయాంలో ప్రకృతి వైపరీత్యాలతోనే లేదా చీడపురుగులతోనే పంట నష్టపోయిన కూడా ఎప్పుడు రైతును ఆదుకున్న దాఖలాలు లేవు. ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతి వైపరీతలతో కానీ చీడ పురుగులతో కానీ పంట నష్టపోతే వారిని ఆదుకునే విధంగా పంటల బీమా పథకం వాస్తవంగా దేశంలో రైతు 50 శాతం ప్రీమిలియం చెల్లింప చేసే విదంగా అమలు అవుతుంది దీనిలో 25 % కేంద్ర ప్రభుత్వం 25% రాష్ట్ర ప్రభుత్వం 50 % రైతులు అమలు అవుతుంది కానీ మన రాష్ట్రంలో 25% కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం ప్రభుత్వం చెల్లింప చేసే 25% తో పాటు రైతులు చెల్లింప చేసే 50% కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లింప చేసే విదంగా రైతు పైన ఎలాంటి ఆర్థిక భారం లేకుండా కేవలం తెలంగాణ రాష్ట్రం లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అమలుకు రూపొందిస్తోంది మేము పేర్కొన్న 3 అంశాలు కూడా రుణమాఫీ రైతు భరోసా పంటల బీమా పథకం కానీ దేశంలో ఉన్న రాష్ట్రాలలో బిజెపి పాలిత రాష్ట్రాలలో కూడా ఎక్కడ కూడా రుణమాఫీ చేయాలన్న సంకల్పం లేదు రైతు భరోసా కేవలం ప్రధానమంత్రి 6000 రూపాయలు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఎకరాకు 7500 ఇవ్వబడే విధంగా ముందుకు వెళుతుందివరి ధాన్యం మద్దతు ధర గిట్టుబాటు కావడం లేదని బావనతోని సన్నారకాలను ప్రోత్సహింప చేయడంలో భాగంగా సన్న రకాల సాగుతో రైతు కొంత దిగుబడి తగ్గుతుందన్న భావనతో కలిగి ఉంటాం కానీ వినియోగం వచ్చేసరికి దొడ్డు రకం మనం వినియోగించ లేకపోతున్నాం పౌరస్వరపర శాఖ ద్వారా పంపిణీ చేయబడేటటువంటి దొడ్డు రకం పంపిణీ చేయబడడం తోని వినియోగదారుడు వినియోగించకుండా పక్కదారి పట్టణం మనం గమనిస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో రైతుకు మేలు చేకూర్చడంతో పాటు వినియోగదారుడుని కూడా దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వంచే పంపిణీ చేయబడేటువంటి బియ్యం వినియోగింపబడాలి అంటే సన్న రకం పంపిణీ చేయడంతోనే వినియోగింపబడుతుంది అందుకోసమని సన్న రకం సాగు చేసే రైతుకు ప్రతి క్వింటాలుకు 500 రూపాయలు మద్దతు ధరకు అదనంగా ఇవ్వడం జరుగుతుందికాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ఆరు మాసాలలో రాయికల్ మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పూర్తి చేయడం జరిగింది అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు.

## రూ. 2 లక్షలోపు రెన్యువల్ చేయని పాత రుణాలు కూడా మాఫీ అవుతాయి

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- రూ. 2లక్షల లోపు ఉండి, రెన్యూవల్ చేసుకొని పంట రుణాలకు కూడా రుణ మాఫీ వర్తిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు తీసుకున్న పంట రుణాలను ఏక కాలంలో తీర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. లక్ష రుణ మాఫీ చేస్తే, ఇప్పుడు రేవంత్ రెడ్డి హయాంలో రెండు లక్షల రుణ మాఫీ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా రైతు రుణ మాఫీ చేశారా అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. లక్ష రుణ మాఫీనే సరిగా చేయలేదని, విడతల వారీగా చేస్తే, రైతులు వడ్డీలు కట్టెందుకే సరిపోలేదని ఆయనన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలు నెరవేరుతున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రతి రోజు 45 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారని, దీంతో ఆర్టీసీ లాభాల బాట పట్టిందన్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ రైతులను ఆగం చేస్తే సన్న బియ్యం దిగుబడిని పెంచేందుకు సీఎం రూ. 500 లు బోనస్ గా ఇచ్చేందుకు ముందుకొచ్చారన్నారు. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇస్తూ రైతుల అభివృద్ధికి పాటు పడుతున్న విషయాన్ని బీఆర్ఎస్, బీజేపీ లు గుర్తించాలన్నారు. ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు బీ ఆర్ ఎస్, బీజేపీ లు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ అన్నారు.దేశంలో ప్రభుత్వాలను కూలదోసిన చరిత్ర ఉన్న బీజేపీ చరిత్ర మరిచిపోయి మాట్లాడటం సరికాదన్నారు. పార్టీని, ప్రభుత్వాన్ని కాపాడుకోడానికి మాతో కలుస్తానన్న వారిని కచ్చితంగా మా పార్టీలో కలుపుకుంటామని స్పష్టం చేశారు. రుణమాఫీకి షరతులు ఉంటాయన్నారు. వందల ఎకరాలున్న మల్లారెడ్డి, కేసీఆర్, కేటీఆర్ లాంటి నాయకులు బడా భూస్వాములకు వేల కోట్ల రూపాయలు మాఫీ చేస్తే మీకు సంతృప్తి కలుగుతుందా అని రుణ మాఫీకి షరతులు ఎందుకని ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ తిరిగి ప్రశ్నించారు. కేసీఆర్ మాట్లాడే మాటలకు హద్దు పద్దు లేదనన్నారు. ఫోన్ ట్యాపింగ్, ధరణిలో, ప్రాజెక్టుల్లో అక్రమాలతో రాష్ట్రాన్ని కేసీఆర్ సర్వనాశనం చేశాడని అయన అన్నారు. ధరణి పేరుతో కోట్లాది రూపాయల విలువైన భూముల్ని అమ్ముకున్నారని అయన ఆరోపించారు. రైతు బంధు 26 వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయని ఆయన ఆరోపించారు. మల్లారెడ్డి లాంటి ప్రయోజనం కోసం రోడ్ల పక్కన వేసే వెంచర్ల భూములకు కూడా రైతు బంధు పేరుతో వేల కోట్లు దుర్వినియోగం చేసిన ఘనత కేసీఆర్ దని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ లు కుమ్మక్కయింది వాస్తవం కాదని చెప్పగలరా అని ఇరు పార్టీల నాయకులను ఆయన ప్రశ్నించారు.పదేళ్లలో కేసీఆర్ ఉద్యోగాలిస్తే తెలంగాణ ఏర్పడక మునుపు లక్ష మంది నిరుద్యోగులుంటే ఇప్పుడు 2లక్షలకు ఎందుకు పెరిగారన్నారు. ప్రాజెక్టులు కట్టి సాగు నీరిస్తే 18లక్షలున్న బోరు బావుల సంఖ్య 30 లక్షలకు ఎందుకు పెరిగిందో కేసీఆర్ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి మల్లేష్ పేర్కొన్నారు.

## అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా 12 లక్షల రూపాయలు

అర్హులైన నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు అంబేద్కర్ అభయాస్త పథకాన్ని అమలు చేయాలి తెలంగాణ ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంగారికి వినతి పత్రం అందజేసిన-తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ టీఎస్ఎస్ఓ) వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





హైదరాబాద్ దామోదరం సంజీవయ్య భవన్ ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులు అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ఉపాధి కల్పించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా 12 లక్షల రూపాయలు, అర్హులైన నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు అంబేద్కర్ అభయాస్త పథకాన్ని అమలు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం మాట్లాడుతూ త్వరలోనే ఈ పథకాన్ని అమలు చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకుడు కర్రే సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

## విజయవంతమైన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



మధిర- ప్రాజెక్ట్ పరిధిలో వైరా మున్సిపాలిటీ పరిధిలో గల ,8వ అంగన్వాడీ కేంద్రాలో మరియు జింకల గూడెం అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మాలతి మాట్లాడుతూ తల్లులకు ప్రీస్కూల్ పై అవగాహన కల్పించారు. నూతన విద్య విధానంలో 0 - 8 సంవత్సరాల్లోపు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ ద్వారా విద్యా బోధన చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రీస్కూల్ పై అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమం ఈనెల 20వ తారీకు వరకు కొనసాగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైరా మున్సిపాలిటీ చైర్మన్ జైపాల్ ఐసిడిఎస్ ఏ సి డి పి ఓ ధనమ్మ మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్ అశోక్ ఆశా కార్యకర్త లిల్లీ పుష్ప అంగన్వాడీ టీచర్లు పి అనిత అన్నపూర్ణ రాధా సుజాత మణి శ్రీదేవి జింకల గూడెం అంగన్వాడీ టీచర్ అరుణ ఆయాలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునికి సన్మానం



ప్రజా గొంతుక /మర్రిగూడ :సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా దబ్బుటి శేఖర్ ఎన్నికైన సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బియస్ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దబ్బుటి శేఖర్ కి బియస్ఎన్ ఫౌండేషన్ చైర్మన్ భానవత్ సుధాకర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ భానవత్ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉన్నతమైన పదవులు సాధించాలని ఫౌండేషన్ తరపున తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మంచికంటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


## ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలి

ఎస్ఓ ను సస్పెండ్ చేయాలి
వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు
జిల్లా కలెక్టర్ కి విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ వినతి
యాదాద్రి భువనగిరి జులై 16 ప్రజా గొంతుక ప్రతినిధి



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కి ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల సంక్షేమ వసతి గృహంలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్ట్ భర్తీ చేయాలన్నారు అదేవిధంగా విద్యార్థుల పట్ల పర్యవేక్షణ లోపంగా వ్యవహరిస్తున్న ఎస్ ఓ ను సస్పెండ్ చేయాలన్నారు అదేవిధంగా హాస్టల్లో మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలన్నారు హాస్టల్లో విద్యార్థులకు వాటర్ సరిగ్గా లేక కరెంటు సౌకర్యం సరిగ్గా లేక బాత్రూంలో డోర్లు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు అనారోగ్య పరిస్థితి ఎదురవుతే చెప్పడానికి బాధ్యులు వార్డెన్ లేక ఇబ్బందులు పడతా ఉంటే ఉన్న బాధ్యులు ఎస్ఓ పర్యవేక్షణ చేసి విద్యార్థుల బాగోదులు తెలుసుకోవాల్సిన వారు హాస్టల్ కి రాకుండా సమస్యలు తెలుసుకోకుండా తీవ్రమైన నిర్లక్ష్యంతో వ్యవహరించడం జరుగుతుంది ఈ సరైన పద్ధతి కాదు వారి పైన వెంటనే చర్యలు తీసుకోవాలన్నారుఈసమస్యలన్నీ ఎస్ఎఫ్ఐ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకపోగా కలెక్టర్ స్పందించి ఈ సమస్యలను త్వరలో పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బుగ్గ ఉదయ్ కిరణ్ మండల నాయకులు వేములకొండ వంశీ నరేందర్ ఫర్దిన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వివాహ రిసెప్షన్ వేడుక



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర మండలం మర్లపాడు గ్రామానికి చెందిన వేల్పుల పవన్ కళ్యాణ్ బ్యాల ల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన పవన్ సహచర పాత్రికేయ మిత్రులు ప్రజా గొంతుక న్యూస్ మధిర ఆర్సి ఇంచార్జ్ ఇరుగు పుల్లారావు ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ మండల రిపోర్టర్ మంద అశోక్ బోనకల్ మండలం ఫోకస్ న్యూస్ రిపోర్టర్ మాగి ముఖేష్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

## విద్యుత్ షాక్ తో బాలుడు మృతి.

జూలై 16 మంగళవారం పోలవరం (ప్రజా గొంతుక న్యూస్) సిహెచ్ వెంకటరమణ ప్రతినిధి):



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై పాత పోలవరం గ్రామానికి చెందిన కోవేడి ప్రసాద్ 11 సంవత్సరాల బాలుడు మృతి చెందడంతో స్థానికంగా తీవ్ర విషాదం నింపింది. ఈ ప్రమాదం పోలవరం మండలంలోని పాండురంగ స్వామి ఆలయం పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళితే ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి కోవేడి ప్రసాద్ పాఠశాలకు ఈరోజు రేపు సెలవు రావడంతో తోటి స్నేహితులతో ఆడుకోవడానికి పాండురంగ స్వామి ఆలయం వైపు వెళ్ళగా అప్పటికే తెగిపడిన విద్యుత్ వైర్లు తగలడంతో అక్కడికక్కడే బాలుడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు,బంధువులు ఘటనా స్థలానికి చేరుకొని స్థానిక ప్రభుత్వాసుపత్రి కి తీసుకొని వెళ్లగా బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బాలుడు మృతి పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



## డెంగ్యూ జ్వరాలతో జాగ్రత్త పాటించండి సిహెచ్వో. చంద్ర ప్రకాష్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామములో డెంగ్యూ అనుమానిత కేసు గీతాంజలి 17 సం.రాలు తండ్రి మల్లేష్ ఇంట్లో విచారణలో భాగంగా రిపోర్ట్ లు పరిశీలించగా పాజిటివ్ వచ్చిందని సిహెచ్వో.చంద్ర ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆమెకు కావాల్సిన మందుల గురించి వివరించడమే కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పడం జరిగింది.వాళ్ళ ఇంటి చుట్టూ పక్కల మురికి గుంతలలో మోరీలలో నీరు నిల్చి ఉన్నదని వాటిని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఆరోగ్య బృందం గ్రామాన్ని సందర్శించి సుమారుగా 120 ఇల్లు తిరుగుతూ జ్వరం కేసులను సర్వే చేసి అనుమానితులకు రక్త నమూనాలను తీసి రిజల్ట్ కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ కు పంపడం జరిగిందని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను చైతన్యం చేస్తూ వారికి అవగాహన కల్పిస్తూ గ్రామంలో పర్యటించడం జరిగింది. గ్రామ పంచాయతీ సిబ్బందితో మోరీలలో మురికి గుంటలో బ్లీచింగ్ పౌడర్ సున్నం చల్లడం జరిగిందని పేర్కొన్నారు.గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటిలో కానీ ఇంటి బయట గాని నీటి నిల్వలు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా వారానికి ఒకరోజు ప్రజలే స్వచ్ఛందంగా డ్రై డే ఫ్రైడే రోజును నిర్వహించుకుని తొట్టెలో హౌజ్ లలో కుండలలో నిల్వ ఉన్న పాతనీటిని పారబోసి కొత్తనీటిని నింపుకోవాలని అలాగే గుంతలలో నీరు ఆగకుండా ఎప్పటి నీరు అప్పుడే పోయే విధంగా గుంతలు పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీ కవతకు సూచించడం జరిగింది. అలాగే ఇంటి చుట్టూ పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకన్న,మనీష్, విజయలక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య,వెంకటమ్మ, ఆశకార్యకర్తలు రాధిక,రాజేశ్వరి, మంజుల ఉన్నారు.

## పోలీసుల ఎదుట లొంగిపోయిన నలుగురు మావోయిస్టులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల సరిహద్దు ఆనుకొని ఉన్న ఛత్తీస్గఢ్ సుకుమా జిల్లాఎస్పీ కిరణ్ చౌహాన్ ఎదుట రూ.20 లక్షల రివార్డ్ కలిగిన నలుగురు మావోయిస్టులు లొంగిపోయారు.వారిలో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. వీరంతా గతంలో పలు విధ్వంసకర ఘటనల్లో ప్రత్యక్షంగాపాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు.

## తైక్వాండో రాష్ట్రస్థాయికి ఎంపికైన అన్నా చెల్లెలు..

గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులతో మాస్టర్ బుద్ధారం రవికుమార్..
వనపర్తి : ప్రజా గొంతుక



వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ కమిటీ హాల్లో జరిగిన తైక్వాండో జిల్లా స్థాయి పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన అన్నా చెల్లెలు బాలుర విభాగంలో బుద్ధారం లోకనాథ్, బాలికల విభాగంలో బుద్ధారం యశస్వి ఎంపికయ్యారు. అలాగే ఈనెల 19, 20, 21 తేదీలలో మంచిర్యాల జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభను కనబరిచి వనపర్తి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సొంట శివలీల బ్లాక్ బెల్ట్ తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ బుద్ధారం మురహరి, మాస్టర్ బుద్ధారం రవికుమార్ విద్యార్థులను అభినందించారు.

## అత్యంత వైభవంగా శీత్ల భవాని పండుగ



తండా ప్రజలను శీత్ల భవాని దేవత చల్లగా ఉండేలా దీవించాలి
సూర్య నాయక్ తండ గ్రామ మాజీ సర్పంచ్ భూక్య రమేష్
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 16/07

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం సూర్య నాయక్ తండ లో ఘనంగా శీత్ల భవాని పండుగ జరుపుకున్నారు ప్రజలందరినీ శీత్ల భవాని దేవత చల్లగా దీవించాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ఎలాంటి దుష్టశక్తులు సూర్య నాయక్ తండ ప్రజలకు రాకుండా ఉండాలని శీత్ల భవాని దేవతను వేడుకున్నట్టు తండ మాజీ సర్పంచ్ భూక్య రమేష్ అన్నారు. ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ శీత్ల పండగను ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో బంజారా తండా వాసులు మంగళవారం రోజున జరుపుకుంటారని ఉన్నారు. శీత్ల భవాని పండుగ గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రత్యేకగా శీత్ల పండగను బంజారాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.శీత్ల భవాని తల్లి దయతో సూర్య నాయక్ తండ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించానని అన్నారు.సు ర్యనాయక్ తండ గ్రామ పెద్దమనిషి బాణోతు మొగిలి మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం శీత్ల భవాని తల్లి దీవెనలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి సూర్య నాయక్ తండ ప్రజలు ఆర్థికంగా బాగా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్లు వసూరం, అజ్మీర లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ రేద్యనాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్, మాలోతు రామన్, భాష, లింగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీ చేస్తాం

ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి
యాదాద్రి భువనగిరి జూలై 16 ప్రజా గొంతుక ప్రతినిధి



రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం జిల్లా కేంద్రంలో క్యాంప్ ఆఫీస్ లో మాట్లాడుతూ అన్నారు ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు మానుకోవాలి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు

## జర్నలిస్టులకు అండగా

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్






ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టివి రాజు గౌడ్ ఉస్మానియాలో జర్నలిస్టులపై జరిగిన దాడిని ఖండించిన ఫెడరేషన్-భారీ ఎత్తున సభ్యత్వ సేకరణసీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ నేతృత్వంలో 50మంది వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరికప్రజాగొంతుక ప్రతినిధి :హనుమకొండ 16/07వరంగల్ జిల్లా పరిధిలోని జర్నలిస్టులందరికీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( టి ఢబ్లు జె ఎఫ్) అండగా ఉంటుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టివి రాజు గౌడ్ అన్నారు. మంగళవారం హనుమకొండ లోని ఆదర్శ లా కాలేజీ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ దామెర రాజేందర్ ఆధ్వర్యంలో దాదాపు 50 మంది జర్నలిస్టులు ఫెడరేషన్ లో చేరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టీవీ రాజు గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఫెడరేషన్ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికి వెంటనే వరంగల్ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం ఇవ్వాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని ఏర్పాటు చేసిన సిక్స్ మెన్ కమిటీ త్వరగా చొరవ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇంటి నివేషణ స్థలాలు పంపిణీ చేయించాలని విజ్ఞప్తి చేశారు ఉస్మానియా యూనివర్సిటీలో జర్నలిస్ట్ పై దాడిని ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని ఇలాంటి ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుంచు ఐలయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విలేకరులతో పాటు, పట్టణస్థాయి జర్నలిస్టులందరి సంక్షేమానికి ఫెడరేషన్ కృషి చేస్తుందన్నారు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా యూనియన్ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో జర్నలిస్టులందరికీ కార్పొరేట్ ఆసుపత్రుల్లో హెల్త్ కార్డులు పనిచేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారువర్కింగ్ జర్నలిస్టుల ఐక్యతకు కృషి చేయాలి సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ఈ సమావేశంలో సుమారు 50మంది వర్కింగ్ జర్నలిస్టులతో కలిసి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో చేరారు. సభ్యత్వం సమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల ఐక్యతకు ఫెడరేషన్ కృషి చేయాలని కోరారు సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ వేదికగా నిలువాలన్నారు. ప్రయివేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇవ్వడానికి కృషి చేయాలని వర్కింగ్ జర్నలిస్టులపై జరిగే దాడులపై ఫెడరేషన్ తగు విధంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు ఫెడరేషన్ ను బలోపేతం చేయాలి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి గోపాల్ జిల్లాలో ఫెడరేషన్ బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి గోపాల్ పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదును త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఫెడరేషన్ ను విస్తృతం పెంచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ మంద రాజేష్, సీనియర్ జర్నలిస్టులు తోటకూరి రాందాస్, మరుపట్ల శంకర్, సుమన్, సురేష్, డి. రవీందర్, హనుమకొండ సాగర్, శ్రీనివాస్, నితిన్, భిక్షపతి, అమ్జద్, సతీష్, కార్తీక్, చంద్రమౌళి, సుధాకర్, రాజు, మధుసుదన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కట్టుకునే ఇండ్లపైనే అధికారుల ప్రతాపం...

చట్టం ఉన్నవాడి చుట్టమా..? అనుమతి లేని నిర్మాణాలపై చర్యలేవి...? వ్యాపారానికి అడ్డుగా ఉందని కాలువైన సైతం కబ్జా చేసి నిర్మాణం....





ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) జులై 16 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డు ఆనుకొని ఉన్న జాతీయ రహదారి ప్రక్కన గల ఉన్న ఖాళీ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పేదల ఇండ్లు కట్టుకుంటే అధికారులు వచ్చి నానా హంగామా చేసి కట్టకుండా ఆఫ్ చేసి వారి ప్రతాపాన్ని పేదల మీదే చూపించేందుకే పరిమితం చేయడం పట్ల ప్రజల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చట్టం ఉన్నవాడి చుట్టం అన్న నానుడి ఉన్నప్పటికీ తరాల మధ్య అంతరాలు పెరుగుతూనే ఉన్నాయి ఆర్థిక అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం కూడా ధనుకులకే అనుకూలంగా మారుతూ ఉంది ఈ కోవలేనే కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామా టాకీస్ లోని వార్డు 1/70 యాక్టు తుంగలో తొక్కి కాల్వను సైతం కబ్జా చేసి నిర్మాణం చేస్తున్న పట్టించుకోకపోవడంపై అధికారుల తీరుపై ప్రజల్లో అసంతృప్తి వెల్లివెతుతుంది. రాజకీయ అండ ఆర్థిక బలం ఉంటే ఏది అసాధ్యం కాదన్నట్టు కొంతమంది షాపును నిర్మించడంతో కాలువ అడ్డుగా ఉండడంతో దాన్ని సైతం కబ్జా చేసుకుని కమర్షియల్ షాపును నిర్మించారు ఆ స్థలంపై ఓ బడా బాబు కన్ను పడడంతో అదే తడువుగా ఆ స్థలం పై నిర్మాణం చేపట్టి కమర్షియల్ షాపును నిర్మించారు ఈ క్రమంలో అడ్డుగా డ్రైనేజ్ కాలువ కనిపించడంతో కాల్వపై నిర్మాణం చేపట్టి షాపుకు దారి నిర్మించుకున్నారు ఈ విషయం అధికారులకు తెలియడంతో కల్వపై నిర్మించిన కట్టడాన్ని తొలగించాలని అధికారులు ఆదేశించినప్పటికీ 24 గంటల్లో కూల్చిన కల్వర్టు గోడను నిర్మించాలని అధికారులు ఆదేశించారు కానీ ఆ వ్యాపారి అధికారుల ఆదేశాలను బేఖాతర్ చేస్తూ నిర్మాణాన్ని పకడ్బందీగా నిర్మిస్తున్నాడు ఇంత ఆక్రమణ జరుగుతున్న ఆర్ అండ్ బి ఇరిగేషన్ మున్సిపాలిటీ అధికారు లలో ఎటువంటి చలనం లేకపోవడం తొ ప్రజలు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు కాల్ ఓవర్ పై నిర్మించిన నిర్మాణాన్ని తొలగించి ఎప్పటిలా ఉండేలా చేసి తన నిర్మాణాలని కొనసాగించుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారుమున్సిపాలిటీ కమిషనర్ వివరణ కోరగా కట్టడం నిర్మిస్తున్న యజమానులకు నోటీస్ ఇచ్చి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# వనపర్తి నియోజకవర్గానికి ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు



ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
వనపర్తి: ప్రజా గొంతుక
వనపర్తినియోజకవర్గంలోనిప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు

35 కొత్త బస్సుల మంజూరుకి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రతిపాదనలు అందించిన ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించిన మంత్రి తీరనున్న పల్లె ప్రజల రవాణా కష్టాలు ఎట్టకేలకు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గ పల్లె ప్రజల రవాణా కష్టాలు తీరనున్నాయి పల్లె ప్రజల రవాణా కష్టాలను, విద్యార్థుల ఇబ్బందులను, మహిళల అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకున్న ఎమ్మెల్యే వనపర్తి నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి ఆర్టిసి బస్సును నడపాలన్న సంకల్పంతో ఆర్టీసీ బస్సులు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో సిటీ బస్ ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి నర్సింగయ్య పల్లి వరకు, రాజనగరం నుంచి వనపర్తి బస్టాండ్ రాజపేట నాగవరం అంబేద్కర్ చౌరస్తా (పానుగల్ చౌరస్తా) మెట్టుపల్లి వనపర్తి జిల్లా కేంద్రం నుంచి దత్తాయిపల్లి చందాపూర్ కందిరీగ తండా, నాగమ్మ తండా కాశీంనగర్,జయన్న తిరుమలాపూర్, మున్ననూర్, అప్పయ్ పల్లి గుంత తండా కీరియతాండ వనపర్తి జిల్లా కేంద్రం నుంచి పెద్దగూడెం కడుకుంట్ల మెంటేపల్లి వనపర్వనపర్తి జిల్లా కేంద్రం నుంచి పెద్దమందడి , జగత్పల్లి మణిగిల్ల, పెద్దమందడి అల్వాల మంగంపల్లి సోలిపురం, చిన్న మందడి ముందర తండా పామిరెడ్డిపల్లి బలిజపల్లి అంకుర్ వెంకటాపురం చిట్యాల వనపర్తికొత్తకోట చిలకటోన్ పల్లి,కన్మనూర్ బలిదుపల్లి, వెల్టూర్, గట్ల ఖానాపురం, మంగంపల్లి, అమ్మపల్లి, మద్దిగట్ల మోజర్ల ,కొత్తకోటఖిల్లా గణపురం మండల కేంద్రం నుంచి మల్కాపురం, మానాజీపేట, ఉప్పరపల్లి, తాండ, షాపూర్, ఘనపురంపర్వతాపూర్, కమలుద్దిన్పూర్, వెంకటాంపల్లి, తిరుమలయ్య పల్లి, అల్లమాయపల్లి, మల్కు మియాన్ పల్లి, అప్పారెడ్డిపల్లి, మామిడిమాడ, వెనికి తాండ, సల్కెలాపూర్, వెల్కిచర్ల గ్రామాలకు గోపాల్పేట మండల కేంద్రం నుంచి గోపాల్పేట పోలికే పహాడ్ తూడుకుర్తి తలుపునూర్ రేవల్లి కేశంపేట, తండా, పాత తాండ కొత్త తండా చాకలి పల్లి ఏదుట్ల గోపాల్పేట గ్రామాలకు గోపాల్పేట మండల కేంద్రం నుంచి గోపాల్పేట ఏదుట్ల కేశంపేట చెన్నారం గొల్లపల్లి చీర్కపల్లి గాంధీనగర్ ఏదుల అనంతపూర్ గోపాల్పేటవనపర్తి జిల్లా కేంద్రం నుంచి అప్పయ్యపల్లి మున్ననూరు జయన్న తిరుమలాపూర్ రేమద్దుల కు షటిల్ బస్ ఏర్పాటు పెబ్బేర్ మండల కేంద్రం నుంచి తోమాలపల్లి శాఖాపూర్ రామమ్మపేట రాంపురం పెబ్బేరు మండల కేంద్రం నుంచి కంచిరావుపల్లి, తండా,కంబల్లాపురంశ్రీరంగాపురం ,పెబ్బేరు మండల కేంద్రం నుంచి రంగాపురం జనంపల్లి మునగమానుదిన్నె పెంచికలపాడు ఈర్లదిన్నె బూడిదపాడు పాత సుగురు కొత్త సుగురు భూనాదిపురం రంగాపురం పెబ్బేరుపెబ్బేరు మండల కేంద్రం నుంచి కిష్టారెడ్డిపేటచెలిమిళ్ళవెంకటాపురం పాతపల్లిఅయ్యవారిపల్లి గుమ్మడం, తాండ, యాపర్ల ,పెబ్బేర్ వనపర్తి జిల్లా కేంద్రం నుంచి నాగర్ కర్నూల్ వయా చాకల్ పల్లి వనపర్తి నియోజకవర్గ ప్రజల అవసరార్థం వివిధ పుణ్యక్షేత్రాల సందర్శనార్థమై వనపర్తి జిల్లా కేంద్రం నుంచి యాదగిరిగుట్ట భద్రాచలం వేములవాడ తిరుపతి శ్రీశైలం మంత్రాలయం, పుట్టపర్తి, అరుణాచలం పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు వనపర్తి జిల్లా కేంద్రం నుంచి కర్నూల్, బెంగళూరు, విజయవాడ నెల్లూరు చెన్నై పూణే ముంబై ప్రధాన నగరాలకు రవాణా సౌకర్యం కోసం బస్సులను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బస్సులు నడవాలన్నా సంకల్పంతో ప్రత్యేకమైన రోడ్లను రూపొందించి ఆ రూట్లల్లో బస్సులు నడిపేందుకు కొత్త బస్సులను మంజూరు చేయాలని కోరుతూ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని కలిసి ప్రతిపాదనలు అందజేయడం నియోజకవర్గ ప్రజల ఇబ్బందుల పరిష్కారంపై ఆయనకున్న నిబద్ధతను చాటుకున్నారు

## మహిళా సంఘాలకు అవగాహన సదస్సు

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలు గురించి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని టీజీబీ సిఎస్పి లో మహిళా సంఘాలకు అవగాహన సదస్సు కార్యక్రమం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సతీష్ నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత సైబర్ నేరాలు,బ్యాంకు స్కీముల గురించి బ్యాంక్ అకౌంట్ ద్వారా అమౌంట్ పొదుపు చేసుకోవడంతో పాటుగా ఇతర ఇన్సూరెన్స్ సౌకర్యాలు కూడా ఉంటాయని తెలిపారు.పీఎంఎస్బివై, పీఎంజేజేబివై,ఏపీవై,ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ చేసుకోవడం ద్వారా రెండు లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల యాక్సిడెంటు భీమా, దీనితో పాటు పెన్షన్ రావడం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎస్బిఐ,టీజీబీ రిజిస్ట్రేషన్ ఏపీకె లింకులు వస్తే ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చేయవద్దని కస్టమర్లకు తెలిపారు.బ్యాంకుల ద్వారా ఎవరైనా ఫోన్ చేస్తే ముందస్తుగా బ్యాంకు మేనేజర్ ను సంప్రదించాలని అన్నారు.మీతో పాటు మీ కుటుంబ సభ్యులందరూ ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ పాలసీ చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఎస్పి ప్రొవైడర్ శ్వేత,సోషల్ మీడియా కన్వీనర్ మోత్కూర్ వెంకటేష్,మహేశ్వరీ, మహిళా సంఘం సభ్యులు భాగ్యమ్మ,శ్రావణి,లావణ్య,మల్లేశ్వరి,మమత,తదితరులు ఉన్నారు




## డిండి(గుండ్లపల్లి)మండలం,చెరుకుపల్లి గ్రామానికి చెందిన నేను అనగా నెల్లోజు చెన్నయ్య తండ్రి బాలబ్రాహ్మం ను



ప్రజా గొంతుక జూలై 16 డివిజన్ ప్రతినిధి తిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

01-07-2024 సోమవారం రోజున నా అవసరం నిమిత్తం మండల కేంద్రానికి(డిండి) వెళ్లి,మరల డిండి నుంచి చెరుకుపల్లి కి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా నాయొక్క ద్విచక్రవాహనం బ్యాగ్లో ఉన్న ఆధార్ కార్డు, ఎస్బిఐ బ్యాంకు ఖాతా బుక్కు,పాన్ కార్డు,వీటితో పాటు 'పాసుపోర్టు' కూడా వచ్చే దారిలో (డిండి నుండి చెరుకుపల్లి)కి తిరుగు ప్రయాణంలో ఎక్కడో పడిపోవడం జరిగింది.కావున ఎవరికైనా దొరికిన యెడల దయచేసి ఈ నంబర్ కు కాల్ చేసి తెలియజేయగలరని మనవి.ఫోన్ నెంబర్:9640832044.

## నాటు సారా స్వాధీనం ఇద్దరిపై కేసు నమోదు




ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా అక్రమంగా నాటు సారా రవాణా చేస్తున్న ఇందియా తండాకు చెందిన 1 బాణోత్ మంజుల, భర్త రాజు, 2 టికే తండాకు చెందిన గుగులోత్ వెంకన్న ,తండ్రి పాపా, వీరి వద్ద అక్రమంగా తరలిస్తున్న 90 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని సదరు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు

# నమ్మండి.... ఇది రోడ్డు!!



అధ్వాన్నంగా గుంపుల రహదారి
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే ఇందుర్తి జమ్మికుంట రహదారి అత్యంత అధ్వాన స్థితికి చేరుకుంది. ప్రయాణికుల పాలిట నరకం చూపిస్తుంది. రోడ్డు మొత్తం గుంతల మయమై పోయింది. రోడ్డుపైన అనేకచోట్ల వర్షపు నీరు నిలిచి రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. వారి డ్రైవింగ్ నైపుణ్యానికి విషమ పరీక్ష పెడుతోంది. ఏమాత్రం అజాగ్రత్తగా వాహనాన్ని నడిపినా పరలోక ప్రయాణానికి గ్యారెంటీ గా వీసా లభిస్తుంది. సుల్తానాబాద్ జమ్మికుంట రహదారిలో ఒక భాగమైన ఈ రోడ్డు గుంపుల నుండి తనుగుల క్రాసింగ్ వరకు ప్రయాణికులకు చుక్కలు చూపెడుతుంది. నిత్యం ప్రజలు తమ అవసరాల కోసం ఆటోలలో అటు జమ్మికుంటకు ఇటుపక్క పొత్కపల్లి రైల్వే స్టేషన్ కు ఈ రోడ్డుపై ప్రయాణిస్తారు. సుల్తానాబాద్ ఓదెల శ్రీరాంపూర్ జమ్మికుంట ఇల్లంతకుంట మండలాల్లో ని వివిధ గ్రామాల ప్రజలు తమ అవసరాల నిమిత్తం నిత్యం ఈ రోడ్డుపై ప్రయాణిస్తారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ రోడ్డు దారుణంగా చెడిపోయిన స్థితిలోకి చేరింది. ఇప్పుడు వారి ప్రయాణాలు ప్రశ్నార్థకంగా మారాయి. అత్యవసరంగా ఆటోలలో ప్రయాణించాలంటే వీలు కావడం లేదు. కారులో ప్రయాణించాలంటే నరకమే మరి.గుంతల్లో ఇరుక్కుపోయి గమ్యం చేరుకుంటామో లేదో తెలియని అయోమయ పరిస్థితి నెలకొని ఉంది. ఈ రహదారి నిర్మాణం గత ప్రభుత్వ హాయంలోనే ప్రారంభమైనా ఇప్పటికీ పూర్తి కాకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా నిర్మాణం పూర్తి కాకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన సమయంలో నాయకులు పోటీలు పడి పాలాభిషేకాలు జరుపుకున్న సందర్భాన్ని గుర్తు చేస్తూ వారిపై మండి పడుతున్నారు. రోడ్డు దుస్థితిపై నోరు మెదపని నాయకుల వైఖరిని తప్పుపడుతూ ఇప్పుడు ఏమైందని ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్డుపై నాయకులు తమ కారులను నడిపి ర్యాలీలు నిర్వహించా లని కోరుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి వెంటనే ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# జూలై 18 నుండి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహణ...

డి.ఈ.ఓ. మాధవి.
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలో ఉపాధ్యాయ నియామకాల కోసం నిర్వహించే డీఎస్సీ 2024 పరీక్షలను జూలై 18 నుండి ఆగస్టు 5 వరకు నిర్వహించ నున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.డీఎస్సీ పరీక్షకు ఉమ్మడి జిల్లా నుండి 7150 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, వీరి కోసం 3 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, మొదటి సారిగా కంప్యూటర్ ఆధారిత ఆన్లైన్ విధానంలోనిర్వహించనున్న ఈ పరీక్షలు మొదటి విడత ఉదయం 9 గంటల నుండి 11-30 గంటల వరకు, రెండవ విడత మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4-30 గంటల వరకు ఉంటాయని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు రెండు గంటల ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, నిర్ణీత సమయానికి గంటన్నర ముందు నుంచి లోపలికి అనుమతిస్తారని, 10 నిమిషాల ముందు గేట్లు మూసి వేయడం జరుగుతుందని అభ్యర్థులు తప్పనిసరిగా తమ హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డు, బాల్ పాయింట్ పెన్ను వెంట తెచ్చుకోవాలని, గడియారాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు నిబంధనల్లో పేర్కొన్నవి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబడవని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆయిల్ ఫామ్ తోటల సాగుపై అవగాహన సదస్సు





ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి

భీమాదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటి ఆవరణలో మంగళవారం కే ఎన్ బయో సైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ తోటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస రావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, 100% భరోసా కల్పిస్తుందని అన్నారు. వరంగల్, హనుమకొండ జిల్లాలో 7500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు సాగు అవుతున్నాయని అన్నారు. సాగు చేసే రైతులకు మద్దతు ధర కోసం టన్నుకు రూ.15,000/-లు అందించాలని కేంద్ర ప్రభుత్వంపై వివిధ రాజకీయ పార్టీలు ఒత్తిడి తీసుకువస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం ఫాం ఆయిల్ ధర టన్నుకు రూ.13,000/- వరకు ఉందని అన్నారు. కె.యన్ బయోసైన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కుశాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి 500 ఎకరాలకు ఒక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఫాం ఆయిల్ గెలల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూమిని కెటాయిస్తే ఈ ప్రాంతంలో ఫాం ఆయిల్ ఫ్యాక్టరిని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇందుకు త్వరలోనే సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిదులతో సమావేశం కానున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం జైన్ కంపెని జనరల్ మేనేజర్ స్టేట్ టెక్నికల్ హెడ్ యస్. భవాని ప్రసాద్ మాట్లాడుతూ, రైతులు ఫాం ఆయిల్ తోటలకు తీసుకోవలసిన యాజమాన్య పద్దతులు, డ్రిప్పు ద్వారా ఎరువులు పంపే విధానాన్ని రైతులకు వివరించారు. అనంతరం ఇఫ్కో ఫీల్డ్ ఆఫీసర్, హనుమకొండ జె. అక్షయ్ రెడ్డి ఇఫ్కో కంపెని వారు ములుకనూరు సంఘానికి ఇచ్చిన రెండు డ్రోన్ల పని తీరు గూర్చి వివరిస్తూ, వాటిని సంఘ సభ్యులకు అందుబాటులో సంఘం ప్రధాన కార్యలయంలో అందుబాటులో ఉంచామని, రైతులు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన శాఖ అధికారిణి మానస, మండల వ్యవసాయ అధికారి యం.డి అఫ్జల్ పాష, సంఘ జనరల్ మేనేజర్ యం. రాంరెడ్డి, సంఘ కార్యవర్గ సభ్యులు, సంఘ వ్యవసాయ అధికారులు మరియు సంఘ సభ్యులు, ఎల్కతుర్తి మండల ఆయిల్ ఫామ్ రైతులు ఎడ్ల రవీందర్ రెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజ్జన్న కు ధన్యవాదాలు తెలిపిన..



భారతీయ జనతా పార్టీ శానగొండ శాఖ
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలంలోని శానగొండ బి జె పి గ్రామ శాఖ పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న కు ధన్యవాదాలు తెలిపింది.గతనెల శానగొండ చెరువు మత్తడి మరమ్మతుకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఓదెల తహసీల్దార్ కు మరియు ఎం పి డి ఓ కు భారతీయ జనతా పార్టీ శానగొండ శాఖ ద్వారా వినతి పత్రాలు ఇచ్చారు.దీనికి వెంటనే స్పందించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అధికారులను ఆదేశించారు సంవత్సరం క్రితం శానగొండ గ్రామ చెరువు మత్తడిని కొందరు గుర్తు తెలియని దుండగులు డిటోనేటర్లతో పెల్చివేశారు. అప్పుడు మాజీ శాసనసభ్యుని హోదాలో దుండగులను పట్టుకొని మత్తడిని వెంటనే నిర్మించాలని విజయరామణారావు ఆందోళన కూడా నిర్వహించారు.నెలక్రితం బీజేపీ శానగొండ గ్రామశాఖ ఫిర్యాదుకు స్పందించిన ఎమ్మెల్యే విజ్జన్న రూ. ఒకలక్ష పదివేల వ్యయంతో ధ్వంసమైన మత్తడిని పునర్నిర్మించారు. దానికి గాను భారతీయ జనతా పార్టీ శానగొండ శాఖ ఎమ్మెల్యే కు,అధికారులకు,శానగొండ గ్రామ కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీ శానగొండ శాఖ ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ఓ ప్రకటనలో తెలిపారు.

## వసతి గృహాల పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలి



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీని ద్వారా సీజనల్ వ్యాధులను నియంత్రించవచ్చని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ సైకాలజిస్ట్ డాక్టర్.మధుకర్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ డాక్టర్ ఎ.మధుసూదన్ లు అన్నారు.మంగళవారం స్థానిక సమీకృత బాలికల వసతి గృహం నందు ఎస్సీ, బీసీ వసతి గృహాల్లోని 4వ తరగతి సిబ్బందికి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, వృత్తి నిబంధనలపై అవగాహన కల్పించారు. హాస్టల్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచడం ద్వారా పిల్లలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా రక్షించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం. నాగలైశ్వర్, బి సి. అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఎ.ఎస్.డబ్ల్యూ.ఓ విజయ పాల్ రెడ్డి, ఎ.బి.సి.డి.ఓ వినోద్,సంక్షేమ అధికారులు, ఎస్సీ, బీసీ వసతి గృహ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంజీవ్(5)వవర్ధంతిసందర్భంగా...

క్రీడాకారిణులకు,ఫుట్బాల్ డ్రెస్సులు అందజేత.
సీనియర్,అసిస్టెంట్,అశోక్.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.

సంజీవ్ (సబ్ ఇంజనీర్) టీజీఎస్,పిడీసీఎల్,మంచి ఫుట్బాల్,ప్లేయర్( 5 ) వ వర్ధంతి సందర్భంగాగద్వాల,ఫుట్బాల్,క్రీడాకారినులకుతెరుమైదానంలోసంజీవ్,ఫ్రెండ్సఅయినావిధ్యుత్ ,శాఖవారు (12)మందికిఫుట్బాల్ డ్రెసెస్ అందజేశారు. ఈ కార్యక్రమంలోఅశోక్, ఉదయ్, నగేష్, మురళి, కృష్ణ,నాగరాజువిజయలుతదితరులుపాల్గొన్నారు.



## ఆటపాటలతో చదువు అంగన్వాడీలోనే సాధ్యం



అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ
మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : జిల్లా కేంద్రం లో ని తొమ్మిదో వార్డులో అంగన్వాడి టీచర్లు ల ఆధ్వర్యంలో మంగళవారం అమ్మమాట – అంగన్వాడి బాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ పాల్గొనిమాట్లాడుతూ ఆటపాటలతో చదువు అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు నేర్పిస్తారని రెండున్నర ఏళ్ళు నిండిన చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని అమ్మమాట – అంగన్వాడి బాట ర్యాలీ ద్వారా పిల్లల తల్లిదండ్రులకు గడప గడప కు తిరిగి పిల్లల పేర్లు నమోదు చేసుకున్నారనితెలిపారు.అంగన్వాడిలో పిల్లలకు చదువు ,ఆరోగ్య మెళకువలు, క్రీడాలు , అక్షరాభ్యాసం నేర్పిస్తామని అదేవిధంగా ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు ప్రీస్కూల్ సర్టిఫికెట్ కూడా మేము అందజేస్తామని అంగన్వాడీ టీచర్లు అన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ గోనే నాగమణి, అంగన్వాడి టీచర్లు గుండగాని జానకమ్మ, పద్మ,ప్రభావతి, ఆయాలు,గర్భిణీ స్త్రీ లు,బాలింతలు,ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## మినీ గూడ్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ సమావేశం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

శ్రీ ఆందోల్ మైసమ్మ మినీ గూడ్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జొన్న కంటి దేవయ్య అధ్యక్షతన సిఐటియు కార్యాలయంఘలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఆర్టి డబ్ల్యు ఎఫ్ ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి పాషా ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మోటారు కార్మిక వర్గం ఒక వర్గంగా ఉండి తమల హక్కుల్ని సాధించాలని సంఘ సంఘటితంగా ఉండి కేంద్రం తీసుకొచ్చేటువంటి నూతన కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టాలని కార్మిక వర్గాన్ని పిలుపునిచ్చారు 2019 రోడ్ సేఫ్టీ చట్టాన్ని రద్దు చేయాలని వెహికల్ ఇన్సూరెన్స్ రేట్లు కేంద్ర ప్రభుత్వం అదుపులో పెట్టాలని టోల్ గేట్ల వద్ద రెస్ట్ రూమ్ లో ఏర్పాటు చేయాలని ప్రతి 100 కిలోమీటర్లకు రెస్ట్ రూమ్ లు కార్మిక వర్గానికి అందుబాటులో ఉండాలని ప్రభుత్వానికి వేలకు వేలు వెహికల్ ట్యాక్స్ లు కడతా ఉన్నటువంటి తరుణంలో టోల్ గేట్ల బాదుడుకు వెహికల్ యజమాన్యం తట్టుకోలేనటువంటి పరిస్థితి ఏర్పడతా ఉంది కేరళ రాష్ట్రం లాగా 58 సంవత్సరాలు పైబడిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా 7000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని పిల్లలకు స్కాలర్షిప్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈనెల 27 28 తేదీలలో రామన్నపేట పట్టణంలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్న తరుణంలో మోటార్ కార్మికులు జిల్లావ్యాప్తంగా ఉన్న డెలిగేషన్ తప్పనిసరిగా విచ్చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ బత్తుల దాసు బద్దుల వెంకటేశం గుర్రం గురవయ్య జొన్న కంటి సురేందర్ చిట్టెంపల్లి నరేందర్ సుక్క జంగయ్య తదితరులు పాల్గొన్నారు

## రైతాంగాన్ని మోసం చేస్తున్న ప్రభుత్వం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల మున్సిపల్ మరియు మండల శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళ వారం నాడు చౌటుప్పల్ బస్టాండ్ ఏరియాలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ శ్రీ దూడల భిక్షం గౌడు మరియు యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగొని శంకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి ఎన్నికల ముందు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని, ఎన్నికల తర్వాత 2 లక్షల రుణమాఫీకి అనేక కొర్రీలు పెట్టడం జరుగుతుంది. రేషన్ కార్డును ప్రమాణికంగా తీసుకుంటామని, అదే విధంగా కిసాన్ సన్మానిది వచ్చిన రైతులకే రుణమాఫీ చేస్తామని తెలంగాణ రైతాంగాన్ని తెలంగాణ ప్రభుత్వం మోసం చేయడం జరుగుతుంది. కావున ఎలాంటి షరతులు విధించకుండా 2 లక్షల రుణమాఫీని తెలంగాణ రైతాంగానికి ఒకేసారి మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహ జయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలే నాగరాజు, గుజ్జుల సురేందర్ రెడ్డి, పాలకూరల జంగయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్ ,ఉడుగు వెంకటేశం గౌడ్, బత్తుల జంగయ్య గౌడ్, కట్ట కృష్ణ, రాధారపు సత్తయ్య, మిరియాల రవి, వనం ధనంజయ, కడారి ఐలయ్య, లగోని పాండు గౌడ్, తేలుకుంట్ల శ్రీధర్, దిండు భాస్కర్, కంచర్ల వెంకట్ రెడ్డి, పోలోజు భాస్కర్, కడవేరు పాండు, మునగాల అమరేందర్ రెడ్డి, పర్ని శ్రీనివాసరెడ్డి, కాయితి ముత్యాలు, వనం సత్యనారాయణ, అమృతం దశరథ, గోశిక నరహరి, బొలెమోని శ్రీశైలం, బడుగు ధనుంజయ, ఇటికాల దామోదర్ రెడ్డి, మునగాల జైపాల్ రెడ్డి, కందగట్ల నర్సిరెడ్డి, వెంకటాచారి తదితరులు పాల్గొనడం జరిగినది.



## నూతన కబడ్డీ కమిటీ ఏర్పాటు.

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట్ట//జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ తోటకురి గట్టయ్య యాదవ్ గారి ఆధ్వర్యంలో నర్మెట్ట మండల నూతన కబడ్డీ అసోసియేషన్ కమిటీ నీ ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది.





నర్మెట కబడ్డీ మండల అధ్యక్షునిగా ప్రజ్ఞాపురం శ్రీధర్,నూతన సెక్రటరీగా తేజావత్ మోహన్ నాయక్,ఉపాధ్యక్షులుగా జాటోత్ సురేష్,ఇట్టబోయిన రాజు,జాయింట్ సెక్రెటరీ బుర్ర నరేష్,కోశాధికారి నేతావత్ అరుణ్ కుమార్, కార్యనిర్వాహన మెంబర్స్ కొర్ర రాకేష్,బానోత్ సుమన్, మలోత్ గణేష్,బానోత్ అశోక్,లను ఎన్నుకున్నారు యొక్క కార్యక్రమంలో జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వై కుమార్ గౌడ్ జిల్లా కోశాధికారి ఎదునూరి ఉప్పలయ్య మరియు ప్రభుదాస్ ఆనంద్ శోభన్ తదితరులు పాల్గొన్నారు.లి

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం



ఎఈఓ భావన

ప్రజాగొంతుక,చౌడాపూర్: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మండల పరిధిలో ని మరికల్ రైతువేదిక లో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో వానాకాలం పంటల లో ఎరువుల యాజమాన్యం గురించి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు మరియు శాస్త్రవేత్తలు రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారి సూచనలు సలహాలు.లివరి పంటలో నత్రజని 48%న్స్త్ర,% భాస్వరం 20%న్స్త్ర%, పొటాష్ 16%న్స్త్ర%,ఒక ఎకరా కి తగు దఫాలు గా చల్లుకోవాలి.లిమొక్కజొన్న పంటలో నత్రజని 80%న్స్త్ర%, భాస్వరం24%న్స్త్ర%,పొటాష్ 20%న్స్త్ర% ఒక ఎకరా కి తగు దఫాలు గా చల్లుకోవాలి.లిపత్తి పంటలో నత్రజని 48%న్స్త్ర%, భాస్వరం24%న్స్త్ర%, పొటాష్ 24%న్స్త్ర% ఒక ఎకరా కి తగు దఫాలు గా చల్లుకోవాలిఅని తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమము లో వ్యవసాయ విస్తరణ అధికారులు భావన,విశ్వనాథ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో వసతులు కల్పించలేని దుస్థితిలో ప్రభుత్వం,



ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి

నిరుద్యోగుల పట్ల రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం.గ్రంధాలయాలను పట్టించుకోని పాలకులు.అధికారం కోసం నిరుద్యోగులను వాడుకున్న రేవంత్ సర్కార్ నిరుద్యోగులను నిర్లక్ష్యంగా వదిలేసిందని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయాన్ని ఆయన సందర్శించి వసతులను, సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం గ్రంధాలయాలను ఒక దేవాలయాలుగా చేసిందని, పోటీ పరీక్షల కోసం సిద్దమయ్యే అభ్యర్థులకు అన్ని వసతులు కల్పించిందన్నారు, కానీ ఈనాడు రేవంత్సర్కార్ ఆ దిశగా అడుగులు వేయడం లేదని, గ్రంథాలయాల్లో నిరుద్యోగ యువకులు నిలబడి చదువుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, డీఎస్సీ, మెగా డీఎస్సీ పేరుతో దగా చేసి అధికారంలోకి వచ్చారని ఆయన అన్నారు, గ్రంథాలయాల దుస్థితిని కనీసం జిల్లా మంత్రి కూడా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని, అధికారం, పదవుల కోసమే నిరుద్యోగులను వాడుకున్నారని ఆయన విమర్శించారు. రైతులను, మహిళలను, చదువుకునే విద్యార్థులను మోసం చేసిన చరిత్ర రేవంత్ సర్కార్కే దక్కిందన్నారు. పిల్లల ఉద్యోగాల పేరుతో గెలిచిన ముఖ్యమంత్రి, మంత్రులు వారి కలలకు సాకారం ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రజాపాలన పేరుకే అని, చేతల్లో మాత్రం ఏదీ ఉండదని, కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం అని ప్రతి ఒక్కరు గుర్తిస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాకు చెందిన పాలకులకు దోపిడిపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదన్నారు. సీఎం పక్కనే ఉంటూ రాష్ట్రాన్ని పాలిస్తున్న మంథని ఎమ్మెల్యే నిరుద్యోగుల సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు

## నూతన జిల్లా ఆడిషనల్ ఎస్పీ ని కలసిన ధర్మ నాయక్



ప్రజా గొంతుక / మర్రిగూడ: నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన రాములు నాయక్ ని ప్రముఖ గాయకుడు, రాష్ట్రప్రభుత్వ అవార్డు గ్రహిత మేగవత్ ధర్మ నాయక్ మరియు కాంటెస్టెడ్ ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థి చందు నాయక్ మేగవత్ జిల్లా ఎస్పీ కార్యాలయం లోని అయన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

# బిజెపిని ఓడించడమే సిపిఎం ప్రధాన లక్ష్యం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం.....
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు







ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అత్యధిక ఎంపీ స్థానాలు గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మార్చటమే లక్ష్యంగా పెట్టుకుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలోనే శ్రీరస్తు ఫంక్షన్ హాలు నందు సిపిఎం జిల్లాస్థాయి ప్లీనం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, బుక్య వీరభద్రం, పొన్నం వెంకటేశ్వరరావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా తమ్మినేని వీరభద్రం పాల్గొని మాట్లాడారు. దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని ఓడించడమే సిపిఎం ప్రధాన లక్ష్యం అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా సాంస్కృతిక, సామాజిక రంగంలో కూడా క్షేత్రస్థాయిలో పోరాటాలు నిర్వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన ఆశించిన స్థాయిలో లేదన్నారు. పార్లమెంటు ఎన్నికలలో గతం కంటే కాంగ్రెస్ బలం పెరిగిందన్నారు. బిజెపి 370 ఎంపీ స్థానాలు లక్ష్యంతో బరిలోకి దిగిందని కానీ ఓడిపోయిందన్నారు. ఒకరకంగా బిజెపి పై ఇండియా కూటమి విజయం సాధించిందన్నారు. కేంద్రంలో బిజెపి బలం తగ్గినా పరిపాలనలో ఏమాత్రం తేడా ఉండదు అన్నారు. బిజెపి లౌకిక తత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని విమర్శించారు. తెలంగాణలో ఓ మార్పు వచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్, బిజెపిల మధ్య ఘర్షణ గా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ బలం భారీగా తగ్గిపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో బిజెపి మతోన్మాద ప్రమాదం పొంచి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని పెరగకుండా చేయటమే సిపిఎం రాష్ట్ర కమిటీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మతతత్వాన్ని రెచ్చగొట్టడం బిజెపికి తేలికగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టుల బలం పెరగవలసి ఉందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో గల ప్రాంతీయ పార్టీలు ఓడిపోగా ఇండియా కూటమిలో గల ప్రాంతీయ పార్టీల బలం పెరిగిందన్నారు. గతంలో బిజెపి ఉత్తర భారతదేశంలో బలంగా ఉండేదని కానీ ఇటీవల జరిగిన ఎన్నికలలో బాగా బలహీన పడిందని కానీ దక్షిణాది రాష్ట్రాలలో బలం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల రెండు లక్షల రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం కొర్రీలు పెడుతుందని విమర్శించారు. ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న రైతులు ముందుగా ఎక్కువగా ఉన్న రుణాన్ని చెల్లించిన తర్వాత ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని చెప్పటం రైతులను మోసం చేయడమే అన్నారు. రుణమాఫీలో కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నష్టం కలిగిస్తుందని విమర్శించారు.అన్ని అన్ని వర్గాల ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తే మాత్రం సిపిఎం వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అందుకు అనుగుణంగా సిపిఎం శ్రేణులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలను అంటిపెట్టుకొని పోరాటాల నిర్వహించాలన్నారు. బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద రాజకీయాలు ప్రజలకు నష్టదాయకమన్నారు. రాష్ట్రంలో ప్రజాతంత్ర సంఘటనను నిర్మించవలసిన అవసరం ఉందన్నారు. ముందుగా వామపక్షాల ప్రజా సంఘాల ఐక్యవేదిక నిర్మించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ బలం తగ్గటంతో బిజెపి బలం పెరిగిందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంతో ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్, అక్టోబర్ నెలలో జరిగే అవకాశం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా రాజకీయ విశ్వాసం కలిగిన సిపిఎం అభ్యర్థులను పోటీలోకి దింపాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, మాచర్ల భారతి, బొంతు రాంబాబు, యనమదల విక్రమ్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, పూర్తి కాలం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణ:: అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జూలై 16: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధుల వ్యాప్తినీ అడ్డుకట్ట వేయ వచ్చని, పారిశుధ్య నిర్వహణను అత్యధిక ప్రాధాన్యతతో చేపట్టాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పారిశుద్ధ్యంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి రోజూ రోడ్లను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, డ్రైనేజీలను క్లీన్ చేయాలని, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా, రోడ్లపై ప్లాస్టిక్ కనిపించకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి రోజూ ఉదయం వార్డ్ అధికారులు, సానిటేషన్ సూపర్ వైజర్ లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య నిర్వహణ చేసేలా పర్య వేక్షించాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణలో అలసత్వం ఉంటే ఎక్కువ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటాయని అన్నారు.జిల్లాలో పారిశుధ్య పనులు ఆశించిన స్థాయిలో జరగటం లేదని, అనేక ప్రాంతాల్లో రోడ్డుపై నీరు నిల్వ ఉండటం గమనించామని అన్నారు. గ్రామాలలో ఫాగింగ్ రెగ్యులర్ గా చేయాలని, వర్షం పడిన తర్వాత నీరు నిల్వ ఉండ కుండా చర్యలు చేపట్టాలని, దోమలు పెరగకుండా ఆయిల్ బాల్స్ వేయాలని ఆమె సూచించారు. నీరు నిల్వ ఉండటం ద్వారా దోమలు పెరిగి వ్యాధిగ్రస్తులు అవుతారనే అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లతో సమన్వయం చేసు కొని ప్రజలకు పారిశుధ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో నీరు నిల్వ అధికంగా ఉండే వల్నరబుల్ ప్రాంతాలను గుర్తించి అక్కడ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలాల పరిధిలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, సంక్షేమ హాస్టల్ లను నేరుగా తనిఖీ చేసి పరిసరాలు పరిశుభ్రం చేయాలని, నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, వంట చేసే ప్రాంతాలలో పాటించాల్సిన జాగ్రత్తలు గురించి వివ రించాలని, ఫుడ్ పాయిజనింగ్, సీజనల్ వ్యాధులు వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకో వాలని మండల పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రతి శుక్రవారం గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో ఉదయం 7గంటలకు పర్యటిస్తూ డ్రై డే నిర్వహించా లని అన్నారు.జిల్లాలో ప్లాస్టిక్, చెత్త అధికంగా ఉండటానికి వీలు లేదని, జిల్లాలో ఉన్న డ్రైయిన్ లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని అన్నారు. సెగ్రిగేషన్ షెడ్ పూర్తి స్థాయిలో వినియోగం లోకి తీసుకుని రావాలని అదనపు కలెక్టర్ పంచాయతీ కార్యదర్శు లను సూచించారు. జిల్లాలో ఉన్న ట్రాక్టర్ ద్వారా ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ వెంకటనారాయణ, ఎంపీడీవో లు ఎంపీ ఓలు,పంచాయతీ సెక్రెటరీలు, టెక్నికల్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులను పరిశీలించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని శ్రీ సత్యసాయి సేవా సమితి ట్రస్ట్ ఆలయ సమీపంలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన అభివృద్ధి పనులను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరిశీలించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి సభ్యులు చేస్తున్న సామాజిక సేవను కొనియాడారు సత్యసాయి సేవా సమితి సభ్యులు నిధుల మంజూరు కు కృషి చేసిన జువ్వాడి కృష్ణారావును ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ సంగ లింగం ఎంబేరి నాగభూషణం ఆడెపు మధు మచ్చ కవిత ఎంబేరి సత్యనారాయణ రియాజ్ ఓలెపు రాజేష్ శ్రీ సత్య సాయి సేవ సమి తి ట్రస్ట్ వ్యవస్థాపకులు వేముల మాణిక్యం ట్రస్టీలు చింత రూపలత అశోక్ ముల్క రాజేశం గుండేటి నందకిషోర్ ఉమాపతి ప్రభాకర్ సుభాష్ వేముల లక్ష్మీబాయి చింత అశోక్ తదితరులు ఉన్నారు

### గంజాయి కేసులు లో నిందితునికి 10 సంవత్సరాల ఆరు నెలలు కఠినమైన కారాగారా శిక్ష మరియు ఒక లక్ష రూపాయలు జరిమానా



ప్రజా గొంతుక జూలై 16 (మహబూబాబాద్):16-10-2023 తేదీన కేసముద్రం ఎస్.ఐ తిరుపతి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి దగ్గర 16 కిలోల 290 గ్రాముల గంజాయి పట్టుకోవడం జరిగింది.అట్టి నిందితుడిని పేరు : రంజిత కుమార్ ప్రధన్, %ం/శీ% రోహిత్ ప్రధన్, వయసు 25, కులం : ఒడియ, షేరగడ గ్రామం, గాజం జిల్లా, ఒడిస్సా రాష్ట్రం, అతనిపై %ఎతీ. చీశీ. 200/2023 బ/ం 8(ం) తీ/ష 20 చీణూూ% యాక్ట్ కింద కేసు నమోదు చేసి మహబూబాబాద్ ఎం.ఆర్.ఓ గారి ముందు చూపించి నిందితుడిని రిమాండ్ కు తరలించడం జరిగింది.ఇట్టి కేసులో ఈరోజు అనగా 16-07-2024 తేదీన మహబూబాబాద్ జిల్లా జడ్జి శ్రీ పి. చంద్ర శేఖర ప్రసాద్ గారు నిందితుడికి 10 సంవత్సరాల ఆరు నెలలు కఠినమైన కారాగారా శిక్ష మరియు ఒక లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ను ఇవ్వడం జరిగింది.గంజాయి అక్రమ రవాణా చేస్తే కఠినమైన శిక్షలు తప్పవు అని ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖూా% గారు ప్రకటనలో తెలిపారు.

### వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన కోరుట్ల మున్సిపాలిటీ చైర్ పర్సన్ అన్నం లావణ్య



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

కోరుట్ల పట్టణంలో ఏకీన్పూర్ లో గల సాయిబాబా మందిరం సమీపంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా టెకోమ, వేప,కానుగ, గుల్మోర్ వంటి మొక్కలు నాటి వాటి రక్షణ కోసం ట్రీ గార్డ్స్ అమర్చారు.ఈ కార్యక్రమంను ఉద్దేశించి కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య మరియు మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ వనమహోత్సవం కార్యక్రమంను ఒక బాధ్యతగా స్వీకరించి మొక్కలు నాటి, నాటడమే కాకుండా వాటి సంరక్షణకు పాటుపడాలని అలా వాటిని సంరక్షించినప్పుడే వనమహోత్సవం విజయవంతం అవుతుందని అంతేకాకుండా పర్యావరణంకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య , వైస్ చైర్ పర్సన్ గడ్డమీద పవన్, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, వార్డ్ కౌన్సిలర్ బద్ది సుజాత మరియు వార్డ్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల్ని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వం ప్రధాన లక్ష్యం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి/తొర్రూరు జూలై 16(ప్రజా గొంతుక): ఈరోజు తొర్రూర్ పట్టణంలోని లైన్స్ క్లబ్ భవనం యందు మదర్ తెరిసా మండల సమాఖ్య 15వ వార్షిక మహాసభ మండల సమాఖ్య అధ్యక్షురాలు అనూష ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని మహిళలందరినీ ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలందరినీ కోటేశ్వరాలను చేయాలని దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ మహిళ శక్తి అనే కార్యక్రమాన్ని తీసుకొని ఆ కార్యక్రమం ద్వారా వివిధ ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలోని మహిళలందరినీ కోటేశ్వరరావు గా చేయడానికి సంకల్పించారని తెలియజేస్తూ, అనుగుణంగా నియోజకవర్గంలోని మహిళలందరినీ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతూ వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని పేర్కొంటూ వారు ఎల్లవేళలా తమను సంప్రదించవచ్చని తెలిపినారు. అదేవిధంగా ఈ సందర్భంగా తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘ సభ్యులకు 20 కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సబ్ సిబ్బంది బ్యాంక్ అధికారులు, వివిధ గ్రామాల మహిళా సంఘ ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలతో పోరాడుతున్న పసివాడి ప్రాణం....

మోహన్ నాయక్ కుమారుడిని ఆదుకోండి తీన్మార్ మల్లన్నను కోరిన ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ జాతీయ కోశాధికారి ప్రజకవి భట్టు వెంకన్న

ప్రజా గొంతుక న్యూస్ / మేడ్చల్ / తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్..








మేడ్చల్ సైదోని గడ్డ తండ కు చెందిన మోహన్ నాయక్ జ్యోతి దంపతులకు 13 సంవత్సరాల అబ్బాయి శ్రీశాంత్ జాండిస్ కారణం బంజారా హిల్స్ రోడ్ నంబర్ 2లో గల రెయిన్బో హాస్పిటల్ లో గత నాలుగు నెలల క్రితం 10 లక్షలకే నయం చేస్తామని చేర్చుకొని దాదాపుగా కోటి ఇరవై లక్షలు దోపిడీ చేశారు ప్రస్తుతం బాబు పరిస్థితి విష మించిపోతున్నాదని మళ్ళీ రోజుకు యాభై వేలు ఇస్తేనే వైద్య చికిత్స లు చేస్తామని గిరిజన కుటుంబానికి వేధింపులు గురిచేస్తున్నారని గిరిజన నేత వెంకన్న తో తల్లి తండ్రులు తమ ఆవేదన ను తెలియ జేయగా వెంకన్న వెంటనే తీన్మార్ మల్లన్న టైమ్ క్యూ న్యూ స్ కుద్బుల్లాపూర్ టీమ్ సలహా దారులు శ్రీ గోపాల్ యాదవ్ గారిని సంప్రదించగ వారు స్వయంగా హాస్పిటల్ కు సందర్శించి హాస్పిటల్ వారి దూరగతాలను శ్రీ యం యల్ సి తీన్మార్ మల్లన్న గారి దృష్టికి తీసుకొచ్చారు తీన్మార్ మల్లన్న హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి నిరుపేదల పట్ల ఇట్లాంటి దుశ్చర్యలు చేయకూడదని ఇంతవరకు దోపిడీ చేసింది చాలని ట్రీట్ మెంట్ సరిగ్గ చేయాలనీ వారి దగ్గర నుంచి ఒక రూపాయి కూడా తీసుకోకూడదని హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడినారు అదేవిధంగా ఏ నిరుపేద కుటుంబానికి ఆదుకోవాలని క్యూ న్యూస్ లైవ్ లో దాతలు ఎవరైనా ఉంటే వీరికి సహకరించాలని సూచించారుఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ కోశాధికారి మల్లన్న సేవలను కొనియాడారు నిజమైన సేవకుడు మల్లన్న లాగే ఉంటాడని బడుగు బలహీన పేదసాద వర్గాలకు ఆదుకునే నిజమైన సేవకుడని వెంకన్న కొనియాడారుఈ కార్యక్రమంలో సహకరించిన గోపాల్ యాదవ్ గారికి దేవేందర్ గారికి వెంకట్ రెడ్డి గారికి మేనం శ్యామ్ గారికి సుదర్శన్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించాలని ఈ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం తరుపున వెంకన్న అన్నారు.

## గ్రామీణ వైద్యుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి సానుకుల నిర్ణయం



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఆర్ఎంపి పిఎంపి లకు ట్రైనింగ్ క్లాసులు నిర్వహించి సర్టిఫికెట్స్ ఇవ్వాలని చెప్పినందుకు గాను,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు. దీనికి సంబంధించి మన రాష్ట్ర ఆర్ఎంపీ పి ఎం పి ల కోసం అండగా నిలబడి అర్ఎంపి ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుక పోయిన ఎమ్మెల్సీ కోదండ రామ్ సారుకు మరియు సోప్పరి శంకర్ సారు అసోషియేషన్ పెద్దలందరు కలిసి గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను మరియు హైకోర్టులో మన ఆర్ఎంపి పి.ఎం.పి లకు అనుకూలంగా విజయం సాధించి దానిని అమలుపరచుటకు గత ప్రభుత్వం తత్సారం చేసిందని, గుర్తు చేసి రాతపూర్వకంగా అన్ని దానికి సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి కి అందిచ్చి, మన ముఖ్యమంత్రి ద్వారా ఆర్ఎంపి పిఎంపి సోదరీ సోదరులకు గుర్తింపు ఇచ్చే విధంగా కృషిచేసిన కోదండ రామ్ సార్ కు సోప్పరి శంకర్ సార్ కు అసోషియేషన్ పెద్దలందరికి,మరియు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కి దీనికి సంబంధించి సహకరించిన అందరి మంత్రులకు మరియు శాసనసభ్యులకు మేము రుణపడి ఉంటామనీ ఆయన అన్నారు.

## జాతీయ సేవరత్న అవార్డు గ్రహీత డా. పేట భాస్కర్ ను సన్మానించిన ప్రజాసంఘాల నాయకులు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

జాతీయ స్థాయి సామాజిక ఉద్యమ నేత తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ జాతీయ స్ఫూర్తి సేవ రత్న అవార్డు అందుకున్న సందర్భంగా మంగళవారం తన నివాసంలో కోరుట్ల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, అంబేద్కర్ సంఘాల నాయకులు పసుల కృష్ణ ప్రసాద్, శనిగారపు రాజేష్, గడ్డం గంగాధర్, చిట్యాల రాజేష్,అభిలాష్ లు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేట భాస్కర్ ముప్పై సంవత్సరాలుగా ప్రజాఉద్యమాలలో తనదైన శైలిలో దళిత బహుజన ప్రజలను చైతన్య పర్చడంలో ముందున్నారని కోరుట్ల రెవెన్యూ డివిజన్ సాధనతో పాటు జాతీయ స్థాయిలో రాజ్యాంగ రక్షణే లక్ష్యం గా సదస్సులు నిర్వహిస్తు ప్రజాహిత కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను జాతీయ సేవరత్న అవార్డు రావడం అభినందనీయమన్నారు.

## పోలీసులపై చేయి చేసుకున్నందుకు అరెస్టు రిమాండ్.



వలిగొండ జులై 16 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ పెట్రోలింగ్ డ్యూటీలో భాగంగా సోమవారం అర్ధరాత్రి అరూరు అర్చి. దగ్గరికి వెళ్లగా అక్కడ కొంతమంది రోడ్డుపైన వెహికల్ అడ్డంగా పెట్టి ఉండడంతో డ్యూటీలో ఉన్న పోలీసులు మీరు ఎందుకు అర్ధరాత్రి ఇక్కడ ఉన్నారు అనిఅడిగినందుకు మీరెవరు మమ్మల్ని అడగడానికి మీరు ఇద్దరే కదా ఉన్నది మేము ఐదు ఐదుగురం ఉన్నామని అని కొట్టి చేతులు వెనుక కట్టి బెదిరించి నందుకు వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు వలిగొండ ఎస్సై డి మహేందర్ తెలిపారు

## జర్నలిస్టులకు ట్రేడ్ యూనియన్ లపై అవగాహన అవసరం: టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జులై 16:విలేకరులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ విది విధానాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు. మంగళవారం నాడు యూనియన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా శాఖ మరియు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ల నేతృత్వంలో శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బాద్యులను జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని గజమాలతో ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంద న్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కా రానికి నోచుకోక, అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మును పెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నా యన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవ డంతో, సరైన వైద్య సదు పాయాలు అందక, పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హుడైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడి టేషన్లు దొరకడం విచార కరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేష న్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ మండల, జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పు కుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరో పించారు. ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయనప్పటికీ పాలాభిషేకాలు చేస్తూ లేనిపోని భ్రమలను కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలతో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్య దర్శులు ఎండి కరీం, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

మేడివిజన్ కంటి ఆస్పత్రి హైదరాబాద్ వారిచే ఈనెల 18 గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు రేగుల భూమానందం కోరారు. బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల కుటుంబ సభ్యులతో పాటు ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు. ఈ శిబిరంలో కంటి చూపు పరీక్ష, కంటి నరాల పరీక్ష , విజన్ పరీక్షలు , కంటి అద్దాల పరీక్షలు, పిల్లలకు ప్రత్యేక కంటి పరీక్ష, లతోపాటు పలు పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల అనంతరం అవసరం ఉన్నవారికి వారి ఆసుపత్రిలో ఉచిత శాస్త్ర చికిత్స చేసి వారి వాహనంలోనే తీసుకురానున్నారు. ఈ వైద్య శిబిరం కోరుట్ల పట్టణంలోని టీచర్ క్లబ్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. ఈ సమావేశంలో సంకె పల్లి ప్రకాష్, రుద్ర సుధాకర్, ఉయ్యాల నరసయ్య, వనతడుపుల మురళి, సుచరిత తదితరులు ఉన్నారు.

## ప్రత్యేకంగా బ్లూ క్లోట్స్ , పెట్రో కార్ సిబ్బందికి మొబైల్ నెంబర్ల కేటాయింపు:





ప్రజా గొంతుక న్యూస్/గోదావరిఖని

మంగళవారం రోజున గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లూ, పెట్రో కార్ డ్యూటీ చేస్తున్న సిబ్బందికి పర్మినెంటు మొబైల్ నెంబర్లు ఉండాలని ఉద్దేశంతో పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్, పెద్దపల్లి డిసిపి చేతన , ఆదేశాలతో గోదావరిఖని ఏసీపీ రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మొబైల్ నంబర్ లు అందజేశారు.ఈ ఫోన్ నెంబర్లతో డ్యూటీలో ఏ సిబ్బంది ఉన్న ఈ ఫోన్ నెంబర్ లు బ్లూ క్లోట్స్ , పెట్రో కార్ సిబ్బదికి పర్మినెంట్ గా ఉంటాయనిప్రజలుగమనించగలరనిఅన్నారు.%దీజ1:9959822621దీజ2:9676942622దీజ3:9032942623జూఢతీశీ ఝతీ:6309242624.%బ్లూ కోర్టు సిబ్బందికి నైట్ టైం లో గస్తీ నిర్వహిస్తున్నప్పుడు చీకటి ప్రదేశంలో కూడా గస్తి నిర్వహించే విధంగా వారికి టార్చిలైట్లు అందజేశారు.రాత్రి వేళలో తిరుగుతున్నప్పుడు లాఠీలు కూడా క్యారీ చేయాలని ఏసిపి సూచించారు.ఈ వర్షాకాలంలో సిబ్బంది యొక్క మొబైల్ ఫోన్లు, ట్యాబ్లు, దయలు 100 ఫోన్లు వర్షానికి పాడవకుండా సిబ్బందికి బ్యాగులు అందజేశారు.సంబంధిత వస్తువులను జాగ్రత్తగా ఉపయోగించుకుంటూ, ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సెక్యూరిటీ కల్పిస్తూ డ్యూటీ నిర్వహించాలని ఏసిపి బ్లూ క్లోట్స్ సిబ్బందికి, పెట్రో కార్ సిబ్బందికి , వన్ టౌన్ పోలీస్ అధికారులు అందరికీ సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, రవీందర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## గంజాయి పట్టువేత ఇరువురిపై కేసు నమోదు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// వెంకటాపురం

ములుగు జిల్లా నువ్వూరు వెంకటాపురం మండలంలో పాలెం ప్రాజెక్టు వెళ్లే దారిలో చొక్కాల గ్రామ సమీపంలో సోమవారం సాయంత్రం వెంకటాపురం పోలీసులు గంజాయి పట్టుకున్నారు సందర్భంగా ఇరువురు వ్యక్తులను పోలీసులు తీసుకొని అరెస్టు చేశారు ఈ మేరకు వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ వెంకటాపురం సివిల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో మంగళవారం మీడియాకు గంజాయి కేసు ప్రెస్ నోట్ ను విడుదల చేశారు వెంకటాపురం సీఐ బి కుమార్ కథనం ప్రకారం మండల పరిధిలోని పాలెం ప్రాజెక్టు రోట్లో చొక్కాల వద్ద సర్జో లక్ష్మణ్ తక్రి నరేష్ అన్న యువకులు అనుమానాస్పదంగా సంచరిస్తూ కొంతమందికి గంజాయి విక్రయిస్తున్నారని ఈ మేరకు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఐదు కిలోల గంజాయి విలువ సుమారు 26 వేల రూపాయలకు పైగా ఉంటుందని అంచనా వేశారు ఈ సందర్భంగా వెంకటాపురం సిఐ బి కుమార్ మీడియాతో మాట్లాడుతూ యువత దుర్వచనాలకు బానిస కాకూడదని అలాగే గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వారి యొక్క బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని కోరారు ఎవరైనా గంజాయిని విక్రయించిన సేవించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సిఐబి కుమార్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వెంకటాపురం సివిల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కే తిరుపతిరావు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పోలీసులపై దాడి

## అరెస్టు రిమాండ్

యాదాద్రి భువనగిరి జూలై 16 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో సోమవారం.అర్ధరాత్రి విధులు నిర్వహిస్తున్న పోలీసులపై దుండగులు దాడి చేసిన ఘటన మండల పరిధిలోని అర్రూరు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం అర్ధరాత్రి పోలీస్ కానిస్టేబుల్ రేగంటి నిరంజన్ హెూంగార్డు శ్రీనివాస్ తో కలిసి ఆర్రూర్ ఆర్చి వద్ద విధులు నిర్వహిస్తుండగా కొద్ది దూరంలోనే రోడ్డుకు అడ్డంగా మూడు బైకులను నిలిపి ఐదుగురు వ్యక్తులు గుమిగూడి ఉండగా అక్కడికి వెళ్లిన పోలీసులు ఎందుకు అర్ధరాత్రి.ఇక్కడ మీరు.గుమిగూడారని ఏం చేస్తున్నారని.అని ప్రశ్నించడంతో ఎదురుదాడికి దిగి మీరెవరు మమ్మల్ని అడగడానికి.మీరు ఇద్దరే ఉన్నారు మేము ఐదుగురం.ఉన్నాము అంటూ.కానిస్టేబుల్ నిరంజన్ ను చేతులు ఒడిసి పట్టి కొప్పుల మత్స్యగిరి, నార్కట్ పల్లి నవీన్, కళ్లెం వీరస్వామి, ఎండి సబిల్, వీర్లపల్లి శేఖర్ లు అసభ్య పదజాలంతో దూషిస్తూ కాళ్లతో తన్ని దాడి చేసి చొక్కా చింపి.గాయపరిచి విధులను ఆటంకపరిచారు. వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా ఏఎస్ఐ మోహన్, జందార్ పురుషోత్తము లు సంఘటన స్థలానికి వెళ్లి నిందితులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు నింధితులను తరలించారు. నిందితులు నేరం ఒప్పుకోవడంతో మంగళవారం జుడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై డి మహేందర్ తెలిపారు

## ఎల్ఐసిగ్రూప్,ఇన్సూరెన్స్ రూ 50

## వేల నుండి 15 లక్షలు.




యాఫీ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ ఎస్.బి. శ్రీనివాసచారి.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

లైఫ్,ఇన్సూరెన్స్,కార్పొరేషన్,ఆఫ్ఇండియా(ఎల్ఐసి)ఏజెంట్లగ్రూప్ఇన్సూరెన్స్ రూ 50 వేల నుండి 15లక్షలవరకుతీసుకువచ్చిన ఘనత లియాఫీ దేనని(లియాఫీ)ఆల్,ఇండియా జనరల్ సెక్రెటరీ ఎస్.బి.శ్రీనివాసచారిఅన్నారు. జోగులాంబగద్వాలజిల్లా కేంద్రంలోని(ఎల్ఐసి)బ్రాంచిఆఫీసులోమంగళవారం ఎల్ఐసి ఏజెంట్ల సర్వసభ్య సమావేశంలో లియాఫీ ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ ఎస్.బి శ్రీనివాసచారిమాట్లాడుతూ,ప్రతిఏజెంటుకష్టపడి పని చేస్తే ఫలితం ఉంటుందని ఆయన అన్నారు. లియాఫీలో సంవత్సరానికి రూ500 రూపాయలు కడితే రూ 25వేలఇన్సూరెన్స్,ఉంటుందని అది కేవలం లియాఫీలో సభ్యత్వం తీసుకున్నవారికిఉంటుందని,ఇటువంటిసౌకర్యంఎక్కడాలేదని,ఒక్కలియాఫీలోనేఉందనిఆయన అన్నారు.ఈసమావేశంలోహైదరాబాద్ డివిజనల్, జోనల్ ఆల్,ఇండియానాయకులుగద్వాలఆఫీస్,లియాఫీ,అధ్యక్షుడుమల్లికార్జున్ గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడురజాక్ ,ప్రధానకార్యదర్శి,బాబాఉస్మాన్ అలీ,కోశాధికారి మురళీకృష్ణ,శ్రీనివాసరెడ్డి,ఉప్పేర్.వెంకటేష్,అల్లాపాడు వెంకటేష్, పెద్ద ఇస్మాయిల్, రాఘవ గౌడ్, బి. శ్రీనివాసరెడ్డి, చారి తదితరఏజెంట్లు పాల్గొన్నారు.

## ఏళ్ల చరిత్ర గల పీర్ల పండుగ... ఇక్కడ దేవుని మహిమలు అన్ని ఇన్ని కావు

పాలకుర్తి/రాయపర్తి (ప్రజా గొంతుక) తెలంగాణ రాష్ట్రంలో కులమాతాలకు అతీతంగా చేసుకునే పండుగ ఏదైనా ఉందంటే మొహరం పండుగనే చెప్పుకోవచ్చు. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ఊకల్ గ్రామంలో హిందువులు అలాగే ముస్లిమ్స్ ఒకటై గత కొన్ని సంవత్సరాలుగా పీర్ల పండుగను ఘనంగా నిర్వహిస్తామని గ్రామస్తులు ప్రజా గొంతుక న్యూస్ కు తెలిపారు. వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్రంలో సాధారణంగా గ్రామాల్లో పీర్ల పండుగ అంటే సందడి వాతావరణాన్ని కనువిందు చేస్తుంది. అయితే అదే తరుణంలో ఊకల్ గ్రామంలో గత కొన్ని ఏళ్ల చరిత్ర గలిగిన పీర్ల పండుగను చేస్తున్నారు. గ్రామస్తులు చెప్పిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోనే పీర్ల పండుగ అనేది ఊకల్ గ్రామంలో నే చాలా అద్భుతంగా జరుపుతారని చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి వారి కోరికలు కోరుకొని కోరికలు నెరవేరిన వారు మళ్లీ వచ్చే సంవత్సరంలో దేవునికి దస్తీలు, కుడుకలు,బెల్లం తులసి మాల ఇలా రకరకాలుగా దేవునికి అలంకరణ సంబంధించిన వస్తువులు భక్తులు ఇచ్చి వెళ్తుంటారు.



# ఆపదబాంధవుడిలా ఆర్థిక సహాయం

## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన జంగిటి విద్యనాథ్

ప్రజా గొంతుక ప్రతినిధి / బచ్చన్నపేట మండలం



జనగామ డిసిసి జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల అద్యక్షులు నూకల బాల్ రెడ్డి అదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ మండల కేంద్రంలో పలు నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందిస్తున్నారు. నారాయణపూర్ గ్రామంలో ఇటీవల విద్యుత్ ఘాతంతో మృతి చెందిన జంగిటీ స్వామీ కుటుంబం నిరుపేద కుటుంబమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ కు మాజీ సర్పంచ్ మాసాపేట రవీందర్ రెడ్డి , నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటీ నరేష్, సమాచారం తెలియజేయడంతో అప్పటికప్పుడు వెంటనే 5000 ఆర్థిక సాయం, వారి ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు . 50 కిలోల సన్న బియ్యాన్ని అందజేసిన నారాయణపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు వీలైనంత త్వరగా విద్యుత్ కార్యాలయం నుండి నష్ట పరిహారం అందేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పరిదె శ్రీనివాస్ మాజీ సర్పంచ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి మరియు నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటీ నరేష్, ఉపాధ్యక్షులు ఉపచారీ, పిఎసిఎస్ డైరెక్టర్ రాములు, పరంకుర్ష రావు, యూత్ అధ్యక్షులు బంద్రు కరుణాకర్, సిద్దులు, మురళీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ముదిరాజులకు ఇచ్చిన అభయ హస్తం

## హామీలు అమలు చేయాలి

### రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్

పాలకుర్తి/తొర్రూరు జూలై 16(ప్రజా గొంతుక) ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ర్యాలీలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అన్ని కులాల కన్నా అధిక శాంతం కలిగిన ముదిరాజులు రాజకీయంగా, విద్యాపరంగా, ఆర్థికంగా ఎదుగు దళ లేక ఇతరుల క్రింద పనిచేస్తూ బానిస బతుకులకు అలవ్వాటపడి బ్రతుకు తున్నారు అన్నారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీలు ఎన్నికలవేళ మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నాయి అన్నారు. రేవంత రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ న్యాయం చేస్తుందని నమ్మి మా ముదిరాజుల ఓట్లను వేషాము. ఎన్నికల వేళ రేవంత రెడ్డి ముదిరాజులను బి. సి. డి నుండి బి. సి. ఏ., లోకి మార్చేందుకు సుప్రీమ్ కోర్ట్ లో పెద్ద లాయర్లను పెట్టి న్యాయం చేస్తానని, అతిపెద్ద సంఖ్యలో ఉన్న ముదిరాజులు చేపలు పట్టడం, ప్రకృతి పరంగా దొరికే పండ్లను అమ్ముకొని బ్రతుకుతున్న దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని వారిని ఆర్థికంగా ధనవంతులుగా తీర్చి దిద్దెందుకు కృషి చేస్తానని, ఎన్నో హామీలను ఇచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఏ ఇక్కటి అమలుకు నోచుకోలేదని భాధను వ్యక్తం చేశారు. మాకు ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు జరుపలని కోరుతూన్నా మని అన్నారు.



అభయ హస్తంలో పేర్కొన్న హామీ ప్రకారం జీవో 15వ తేదీ 19 2 2009 ముదిరాజ్ /ముత్త రాశి/ తేనుగోళ్లు బీసీ డీ నుండి బీసీ ఏ పునరుద్ధరణ చేసి తక్షణమే దానిని బిసిఏ లో మార్చడం జరగాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం %బాజ% 11 10 2022 ఈ సమస్యలను రాష్ట్ర బీసీ కమిషనర్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందున తెలంగాణ బీసీ కమిషన్కు తగిన ఆదేశాలు జారీ చేసి,పై హామీని అమలు చేయవలసిందిగా వారు కోరారు. ముదిరాజుల అభివృద్ధి కోసం, ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ను ఏర్పాటు చేస్తూ ప్రకటించినందున ధన్యవాదాలు తెలిపారు. దానికి మా సంఖ్యాపరంగా కూడా ఆలోచించి ప్రతి సంవత్సరానికి రూపాయలు వెయ్యి కోట్ల నిధులు కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. %+హ. వీం. చీశీ%. 98/1964, 22 1 1964 రిక్రూట్మెంట్ %+హ. వీం. చీశీ%. 6 జీవోల ప్రకారము చెరువు, కుంటల మత్స్య సంపదపై ముదిరాజుల తెనుగు, ముత్తరాజుల, బెస్త, గంగపుత్ర, గూండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధముగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల సోమయ్య ముదిరాజ్, మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ గుండా వెంకన్న ముదిరాజ్, కేసుద్రం మండల అధ్యక్షులు లింగాల పిచ్చయ్య ముదిరాజ్, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి/రాయపర్తి(ప్రజా గొంతుక): తొర్రూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన ఎస్ శ్రీరాములు గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 11750 రూ,,విలువగల చెక్కును పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే హనుమాన్ల యశస్విని రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు, రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మరియు నాయకులు ఉల్లంగుల నర్సయ్య, భూక్య సమ్మయ్య, దేదావత్ రామ, కిషన్ పాల్గొన్నారు.



# వాస్విక్ ఫౌండేషన్ సేవలకు గుర్తింపు

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.

జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, హేమంత్, వాస్విక్ ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో,పాఠశాలల్లో, ఆసుపత్రులల్లో చేస్తున్న సేవా కార్యక్రమాలు, పేదలకి అందిస్తున్న సాయం, పేదింటి ఆడబిడ్డలకి పుస్తె మట్టెలు అందజేత, రక్తదాన, అన్నదానం, పేదింటి బిడ్డలకి ఉచిత విద్యని అందివ్వడం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతో మందికి వైద్యం ఫౌండేషన్ ద్వారా అందించామని, అనాధ వృద్ధ ఆశ్రమలకి చేస్తున్న సేవా తదితర కార్యక్రమాలను గుర్తించిన ఢిల్లీకి చెందిన నేషనల్ హ్యూమన్ వెల్ఫేర్ కౌన్సిల్ వారు ,ఇన్స్పైరింగ్ యూత్ అఫ్ ఇండియా అవార్డ్స్ అందజేసేందుకు ఎంపిక చేసినట్లు తెలిపారు.

తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి ఈ అవార్డులకి ఎంపిక చేసినందుకు ఆనందంగా ఉందని అని ఫౌండేషన్ నిర్వాహకులు అన్నారు.



